ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72129
Office—Three Lines—72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం *

వివాహ్ సమయాల్లో
పెండ్లి కొడుకులకు-పెండ్లి కూతురులకు
పెండ్లి చీరెలు, సూట్ గుడ్డలు
సరసమైన ధరలకు మీ వద్ద లభిస్తాయి
సి. యస్. బ్రదర్స్
వస్త్రాల వ్యాపారులు వత్తిరిగల్
హైదరాబాద్-ఆంధ్ర ఫోన్: 42064
SKP

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఒకసంవత్సరమ్ గ్యారంటీతో
నకిలీలకుమోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ 43-129, మోండా మార్కెట్, సికింద్రాబాద్ 3

సంపుటి 11 : సంచిక 190 * సికిందరాబాద్ 14—4—1971 బుధవారం * 6 పేజీలు : 13 పైసలు

సిబ్బంది సమ్మె కొనసాగింపుతో ప్రభుత్వ కార్యాలయాలలో పనిస్తంభన

టీచర్లు గైర్‌హాజరు అయినందున కొన్నిచోట్ల పరీక్షల వాయిదా

దేశ సమైక్యతకు భంగం కలిగించే ప్రసక్తి లేదు

తమిళనాడు ముఖ్యమంత్రి ప్రకటన

మద్రాస్ ఏప్రిల్ 13 (యు ఎన్ ఐ)

డి ఎం కె పార్టీ కాని తమ ప్రభుత్వం కాని దేశ సమైక్యతకు భంగం కలిగించే విధంగా వ్యవహరించదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు ఇక్కడ చెప్పారు.

రాష్ట్రాలకు ఇతోధికాధికారాలు కట్టబెట్టే యత్నాలు ఫలించకపోతే బంగ్లాదేశ్ పరిస్థితి మన దేశంలో కూడా తలెత్తుతుందని తాము చెప్పినట్లు పాకిస్తాన్ రేడియో చేస్తున్న ప్రచారాన్ని ఒక విలేకరి ప్రస్తావించగా శ్రీ కరుణానిధి పై విధంగా చెప్పారు.

అధికార కాంగ్రెస్ కొత్తకార్యవర్గం ఏర్పాటు

న్యూఢిల్లీ ఏప్రిల్ 13 (యు ఎన్ ఐ)

అధికార కాంగ్రెస్ ఆ పార్టీ ఎం పి లు సంజీవయ్య 21 సభ్యులతో కొత్త కార్యవర్గాన్ని ప్రకటించారు.

పార్టీ కార్యవర్గంలో కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించబడిన సభ్యులంతా ఈ కార్యవర్గంలో ఉన్నారు. కొన్ని వర్గాలు లోపించినట్లు యువకులకు (మిగతా 6వ పేజీలో)

నగరంలో ఉపాంశ

హైదరాబాద్, ఏప్రిల్ 13

గరిష్ఠ ఉష్ణోగ్రత :	40 సెం. డి
కనీస ఉష్ణోగ్రత :	24 సెం. డి

నగరంలో ఊరేగింపులు, సభలను నిషేధిస్తూ పోలీసుల ఉత్తర్వు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 13

రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది ఉపాధ్యాయులు తదితర ఉద్యోగులు నేటి రెండవ రోజున కూడా సమ్మె కొనసాగించడంతో ప్రభుత్వ కార్యాలయాలలో పని స్తంభించి పోవడమేకాక కొన్నిచోట్ల స్కూళ్ళలో పరీక్షలను కూడా వాయిదా వేయవలసి వచ్చినది

నగరాలలో సిబ్బందిలో నేడు మరి కొంతమంది సమ్మెలో పాల్గొన్నారు సచివాలయ సిబ్బందిలో 90 శాతం మంది సమ్మెలో పాల్గొన్నట్లు ఎన్ జి వో ల నాయకులు ప్రకటించారు

సచివాలయ సిబ్బందిలో కనీసమోజరైన వారి సంఖ్య, 67 శాతం నుండి 62 శాతానికి నేడు తగ్గినట్లు అధికారులు తెలిపారు

ప్రభుత్వం మా పట్ల తాత్కాలిక సహనం అత్యంత వివేకం మరియు సమన్యాయపై దర్పంలకు సిద్ధపడినది ప్రకటించినది

యు ఎన్ ఐ వార్త ప్రకారం రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కర్ రెడ్డి ఉద్యోగులతో చర్చలకు వేసమ్మతూ సిద్ధపడినట్లు అన్నారు తాత్కాలిక సహనం అవసరమే కాని అవసరమైతే సమస్యను సరిదిద్దడం వంటి రంగాలపై చర్చలకు ద్వారాలు తెరచే ఉంచినట్లు అన్నారు.

సున్నితమైన అధికారంగా ఉద్యోగులు నేడు సమ్మెలో పాల్గొన్నట్లు సంయుక్త కార్యాచరణ సమితి ప్రకటించింది

ఏవి అధికారులో ఎంతమంది సమ్మెలో పాల్గొన్నారో అధికారుల సంఖ్యను కూడా ప్రకటించినట్లు వారు చెప్పారు

సచివాలయ సిబ్బంది 62 శాతం పనిలో పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. అయితే 90 శాతం మంది సచివాలయ సిబ్బంది నేడు సమ్మెలో పాల్గొన్నారని సంయుక్త కార్యాచరణ సమితి ఒక ప్రకటనలో తెలియజేసింది

అయితే అత్యవసర సర్వీసులు యథా ప్రకారంగా పని చేస్తాయి

వాటర్ వర్క్స్, ఎలక్ట్రిక్ వర్క్స్ శాఖలు, ఇంకా వివిధ శాఖల ఉద్యోగులు నేడు సమ్మెలో చేరినట్లు సిబ్బంది సంయుక్త కార్యాచరణ సమితి ప్రతినిధి తెలియజేసారు.

సివిల్ సమ్మెలో పాల్గొనని జీరో అవర్ ఎకానమిక్స్, స్టాటిస్టిక్స్ సిబ్బంది కూడా నేడు పనికి హాజరు కాలేదు

గాంధీ ఆసుపత్రిలో నాలుగవ తరగతి సిబ్బంది పనికి హాజరు కానందున వారి స్థానే హోమ్‌గార్డు పనిచేయవలసి వచ్చిన దని ఆసుపత్రి ఆర్ ఎం ఓ అన్నారు ఉస్మానియా ఆసుపత్రిలో 25 మంది విద్యార్థులను తప్పనిసరిగా సిబ్బంది నేడు పనికి హాజరు కాలేదు లేబరేటరీ టెక్నీషియన్లతో సహా వారు సమ్మెలో దేశారు మొత్తానికి సమ్మె ప్రశాంతంగా జరిగింది

సంయుక్త కార్యాచరణ సమితి ప్రకటన

నగరంలో ప్రభుత్వ కార్యాలయాలన్నీ పూర్తిగా నిర్మానుష్యంగా ఉన్నాయనీ సచివాలయంలో 90 శాతం ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారనీ సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ జి రామచంద్రారెడ్డి, అధ్యక్షులు శ్రీ కె రామకృష్ణారెడ్డి తదితరులు నాలుగవ తరగతి ఉద్యోగుల

(మిగతా 2వ పేజీలో)

ప్రతి గ్రామానికి రోడ్డు

చండీగఢ్ ఏప్రిల్ 13 (యు ఎన్ ఐ)

రాష్ట్రంలో అన్ని గ్రామాలకు ఇంటర్ రోడ్డు నిర్మించిన మొదటి రాష్ట్రమనే ఖ్యాతి త్వరలో హర్యానా పొందనున్నది

పూర్తిగా గ్రామీణ విద్యుదీకరణ పనులలో కూడా మొత్తం దేశంలో హర్యానా తొలిరాష్ట్రం కానుంది

హర్యానా పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ రణసింగ్ నిహాల్ పత్రికా పత్రికా సదుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో సమారు మూడు వేల గ్రామాలను రోడ్లతో ఇదివరకే కలిపి ఉన్నామని మిగిలిన నాలుగు వేల గ్రామాలకు 1976 ఆగస్టులోగా రోడ్లు నిర్మిస్తామని తెలిపారు

పబ్లిక్ వర్క్స్ శాఖ దీపతో సాగనున్న కృషి తన అంచనాలకు అధికమనీ 1970 - 71 సంవత్సరంలో రెండు వేల కిలోమీటర్లకు పైగా రోడ్లు నిర్మించారని తెలుపుతూ 1969—70 సంవత్సరంలో 800 కిలోమీటర్లు నిర్మించారని శ్రీ రణసింగ్ అన్నారు

వర్తమాన సంవత్సరంలో రోడ్ నిర్మాణ కార్యక్రమాలకు 17 కోట్ల రూపాయలు వెచ్చించారని రాష్ట్రంలో అన్ని గ్రామాలను రోడ్లతో కలిపే అద్భుతమైన పూర్తి శక్తుడానికి మరి 50 కోట్ల రూపాయల అవసరమని మంత్రి వివరించారు.

పరిగణన కొరకూ పథకం రాజధానులకు బంగ్లాదేశ్ న్యాయబారాలు

అగర్తలా ఏప్రిల్ 13 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ యాహ్యాఖాన్ మరి బంగ్లాదేశ్ రహస్య ప్రభుత్వాన్ని నడిపే అధికారులుగా ప్రకటించారు

స్వతంత్ర బంగ్లా రేడియో నేడు ఈ వార్తను ప్రసారం చేసింది ఈ కొత్త పథకాన్ని సయ్యద్ నజ్రుల్ ఇస్లామ్ ఉపాధ్యక్షులు తాజుద్దీన్ అహ్మద్ ప్రధాని విదేశాంగ మంత్రి ఈ పథకం చొరవగా పథకం కొనసాగుతోంది

పరోక్ష మార్గం లోండ్కారీ మంత్రి అహ్మద్ ఎం హెచ్ ఖాన్ కమాండర్ మేజర్ జనరల్ మంత్రులుగా నియమితులైనట్లు స్వతంత్ర బంగ్లా రేడియో ప్రకటించింది

ఈ అధికారులు సభ్యుల మంత్రివర్గం యుద్ధకాల ప్రభుత్వంగా పని చేస్తుంది. ఏమంటే పోరాటాన్ని కొనసాగిస్తుంది

బంగ్లాదేశ్ స్వతంత్ర, స్వతంత్ర ప్రతినిధి వర్గం ఒకటి దిల్లీకి బయలు దేరినదనీ అక్కడ నుండి ఇతర ప్రపంచ దేశాలకు రాజధానులకు బంగ్లారాజ్య సమితి పేర్కొనదని స్వతంత్ర బంగ్లారేడియో ప్రకటించినది

బంగ్లాదేశ్ ప్రభుత్వం భారత సింహాసనం ప్రత్యామ్నాయదేశాల ప్రభుత్వాలను బంగ్లా దేశ్ పరిగణనకై విజ్ఞప్తి చేసినదని తమకు అవసరం సహాయాన్ని చేయమని కోరినది

పలుచోట్ల విమోచన దళాల పురోగమనం

లాల్ మొనిర్‌హాట్, దినాజ్‌పూర్ తిరిగి పాకిస్తాన్ సేనల పతనం

కృష్ణనగర్ ఏప్రిల్ 13 (ప్రెటిఐ)

బంగ్లా దేశ్‌లోని అనేక ప్రాంతాలలో నేడు విమోచన దళాలకు పాకిస్తాన్ సైన్యానికి మధ్య తీవ్ర పోరాటం జరిగింది

కీలకమైన కొమిల్లా పట్టణం స్వాధీనం కోసం జరిగిన పోరాటంలో విమోచన దళాలు పాక్ సైన్యంపై బాగా దెబ్బ తీసాయి

కొమిల్లా పట్టణంలో సగభాగం విమోచన దళాల పరమైంది సరిహద్దులు కమ్యూనికేషన్ కేంద్రాన్ని స్వాధీనపరచుకునేందుకు విమోచనదళాలు వీరోచితంగా పోరాడుతున్నాయి

విమోచనదళాలు ఖుల్నా పట్టణం రాజధానులపై తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకుని మరీ ముందుకు సాగాయి

లాల్ మొనిర్‌హాట్ దినాజ్‌పూర్‌లను పాకిస్తాన్ సైన్యాలు నేడు తిరిగి స్వాధీనం చేసుకున్నాయి

అయితే దినాజ్‌పూర్ లాల్‌మొనిర్‌హాట్ వద్ద పాకిస్తాన్ సైన్యానికి తీవ్ర నష్టాలు సంభవించాయి విమోచనదళాలు అద్భుతంగా పోరాడినప్పటికీ శత్రువుకు అయిదు విధాలుగా ఎక్కువగా ఉన్నందున వెనక్కి తమనిహరించుకోవలసి వచ్చింది

ఢాకాలో కీలకయుద్ధాల మధ్య సంపర్కాలు ఆగిపోతూ ఉన్నాయి నగరంలో నేడు కూడా కర్ఫ్యూ కొనసాగిందాకాలో పోలీసులు అధికారులు వర్తిస్తుందని సోదా చేస్తున్నారు

ఖుల్నా నుండి పాకిస్తాన్ సైన్యాన్ని తరిమివేసినట్లు అవామీలీగ్ నాయకుడు పాపాయుద్దీన్ అహ్మద్ తెలిపారు

పాఠశాలలలోనూ కళాశాలలోనూ విద్యనభ్యసిస్తున్న బాలికలు కూడా పాయుద్ధాలు పాల్గొంటున్నారు

కేవలం పతకాలు ధరించి తోడ్పడడమే కాక ఆయుధాలు కూడా చేపట్టి సహసోపేతంగా పోరాడుతున్నారని నిర్వాసితుల శిబిరంలో ఎక్కడికి చేరిన యువకుడొకడు విలేకరి వద్ద పేర్కొన్నాడు

నిర్వాసితుల శిబిరాలలో ప్రత్యేకించి పిల్లలు ఇబ్బందులు పడుతున్నట్లు తమ పిల్లలు ఇక్కడ ఆకలితో అలమటిస్తున్నారని ఒక తల్లి ఆవేదనతో పేర్కొంటూ ఎన్.ఎస్.వి నాయకుడు శ్రీ గోపాలగౌడ్ ప్రాసిన లేఖ అందిన అనంతరం శ్రీ పాటిల్‌కు గవర్నర్ తెలిపారు

విధాన సభలో తమకు మెజారిటీ ఉన్నప్పటికీ ప్రస్తుత రాజకీయ పరిస్థితి దృష్ట్యా మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయ తలపెట్టలేదని శ్రీ వీరేంద్రపాటిల్ చెప్పినట్లు గవర్నర్ తెలిపారు

లోక్‌సభ ఎన్నికలలో ఏకాలు చెప్పిన తీర్పు దృష్ట్యా తాము ఆ నిర్ణయానికి వచ్చినట్లు శ్రీ పాటిల్ చెప్పారని కూడా అయిన తెలిపారు

వర్షాకాలం పూర్తి అయిన తరువాత అక్టోబరు లేదా నవంబర్ నెలలో విధాన సభకు అర్థాంతర ఎన్నికలు జరగవచ్చని గవర్నర్ తెలిపారు.

మనమేంచేస్తున్నాం?

బొంబాయి ఏప్రిల్ 13 (యు ఎన్ ఐ)

బంగ్లా దేశ్‌లో శ్రీ పురుషులు పిల్లల మారణ కాండను చూసి పెద్ద పొస్టరును నేడు తలలారేసరికి నగరంలోని అన్ని పొంతాలలో గోడలకు అతికించి ఉన్నాయి

ఆ పోస్టరైన "ఎపాక్ కాల్ బాయ్‌సెట్‌తో పొడవ దంపుతున్నారు" అని, మరి "మనమేం చేస్తున్నాం?" అని కింద పెద్ద అక్షరాలతో వ్రాసి ఉన్నది ఆ పోస్టరును చూడటానికి గుమిగూడిన వారు కంట తడిపెట్టకుండా ఉండ లేకపోయారు

పాక్ విమానదారులలో బంగ్లాదేశ్‌లోని దర్గాలు ధ్వంసం

పలాంగ్ ఏప్రిల్ 13 (యు ఎన్ ఐ)

ఈశాన్య రాష్ట్రాలపేర ఏమాజస్వీకారం చేసిన పాకిస్తాన్ సైనిక ఆయకత్వం ఈశాన్య మత కేంద్రాలను మత ప్రచారకులను బంగ్లాదేశ్‌లో వదలివేయడంలేదు

పాకిస్తాన్ విమానాలు సర్వత్రపై ఇటీవల జరిపినదాడులలో రాజధానాదాపు పీరిపా జిల్లాలో ఏర్పాటు ధ్వంసమయిన పాక్ సైనికుల ఇటీవలి చారిత్రక దృశ్యాలను బయటపడవలసినదిగా బంగ్లాదేశ్ నేడు త్వం ప్రపంచ ముస్లిం దేశాలకు విజ్ఞప్తి చేసింది

అరేబియా నుండి సిల్హట్‌కు వచ్చి స్థిరపడి పోయిన పీరహజ్రత్ షాజలాల్ ఈ దర్గాను సాధించాడు

పోలీస్ నిర్బంధంలో లేడని ఖిజ్రు వెలడి

సింగపూర్ ఏప్రిల్ 13 (ప్రెటిఐ)

షేక్ ముజిబుర్ రహమాన్ నిర్బంధములో లేరని స్వేచ్ఛగా తిరుగుతూ బంగ్లాదేశ్ పోరాటాన్ని నడిపిస్తున్నారని ఇనకు తెలిసినదాని చెప్పారని లీషు దమ్మీరీ ఇక్కడికి పాకిస్తాన్ నుండి తిరిగి వచ్చి చెప్పారు.

లీషు దమ్మీరీ రెండున్నర వేలు పాకిస్తాన్‌లో ఉండి వచ్చారు.

మైసూర్ విధానసభ రద్దుకు సిఫారసు

అక్టోబర్ లేక నవంబర్‌లో అర్థాంతర ఎన్నికలు జరగవచ్చని గవర్నర్ ప్రకటన

బెంగుళూరు ఏప్రిల్ 13 (ప్రెటిఐ)

ఏ రాజకీయ పార్టీ కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేక పోయిన కారణంగా మైసూర్ విధాన సభను రద్దు చేయవలసినదిగా రాష్ట్రపతికి మైసూర్ గవర్నర్ శ్రీ ధర్మవీర్ నేడు సిఫార్సు చేసారు.

పత్యేక దూత ద్వారా తమ నివేదికను నేడు రాష్ట్రపతికి పంపారు

మంత్రివర్గం ఏర్పాటులో తమకు అనుకూలత లేదనీ ప్రతిపక్ష కాంగ్రెస్ కనక మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసే తాము బలపరచనని పేర్కొంటూ ఎస్.ఎస్ వి నాయకుడు శ్రీ గోపాలగౌడ్ వ్రాసిన లేఖ అందిన అనంతరం శ్రీ పాటిల్‌కు గవర్నర్ తెలిపారు

విధాన సభలో తమకు మెజారిటీ ఉన్నప్పటికీ ప్రస్తుత రాజకీయ పరిస్థితి

కలకత్తాలో ఒకనిహత్య ఐదుగురికి గాయాలు

కలకత్తా ఏప్రిల్ 13 (ప్రెటిఐ)

కలకత్తా నగరంలో గడచిన 24 గంటలలో జరిగిన సంఘర్షణలలో ఒక వ్యక్తి మరణించాడు. ఒక తాగుబోతుతో సహా ఐదుగురు గాయపడ్డారు.

పోలీసులు బిడ్‌పూర్ ప్రాంతంలో ఒక చోట దాడి జరిపి 17 బాంబులు రెండు దేశీ బాంబులు 7 కత్తులు మూడు బళ్లు 13 ఆసిడ్ సీసాలు వశపరచుకున్నారు

ఉద్యోగావకాశాల కల్పన పథకం తక్షణం అమలు

రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శుల సమావేశంలో అంగీకారం

న్యూఢిల్లీ ఏప్రిల్ 13 (ప్రెటిఐ)

దేశంలోని 8371 బ్లాకులలో జిల్లాకు వెయ్యి మందికి వంతున ఉద్యోగావకాశాలను గ్రామీణ ప్రాంతాలలో సృష్టించడానికి ఉద్దేశించిన ప్రత్యేక పథకాన్ని కేంద్ర పరిశీలనకు సమర్పించాలనికి ముందుగానే పారంభించనున్నారు

వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ఏ విధంగా నిర్ణయానికి వచ్చారు

రెండు రోజుల సమావేశం నేడు పూర్తయినది కేంద్ర మంత్రివర్గ కార్యదర్శి శ్రీ టి స్వామినాథన్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ పథకాన్ని కొలమాన్ అంగీకరించడం అనుకు పరిచయంకొనడం ఏమీ అపరిచితాలను ఎదుర్కోవలసిన పని లో తలనిలేని వాటిని తొలగించడం మరి మార్గాలను సిద్ధపరుచుకోవడానికి ఈ సమావేశం జరిగినది

రాష్ట్రాలు ఈ పథకాన్ని ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి చేపట్టవలసి ఉన్నప్పటికీ ఏ ఒక్క రాష్ట్రం కాని, కేంద్ర పాలిత ప్రాంతం కాని పరిశీలన అనేక లోపాలు తీసుకులేని సమావేశంలో పాలుపంచుకోలేదని ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల కార్యక్రమంలో నిమగ్నమై ఉండడం కారణంగా తెలిపారు

ఈ పథకాన్ని వెంటనే అమలు పరచాలని శ్రీ స్వామినాథన్ ప్రధాన కార్యదర్శులకు విజ్ఞప్తి చేశారు. ఈ పథకం కింద చేపట్టే కార్యక్రమాలలో రోడ్ నిర్మాణం పనులే జరిగేవనీ పనులు నిర్మాణం భూమిని సాగుకు యోగ్యంగా చెయ్యడం మొదలయిన పనులు వర్షం కురిస్తే కొట్టుకొని పోయేట్టుకాక, కొంత కాలం నిలిచేవిధంగా ఉండాలని కూడా ఆయన తెలిపారు

పి.డబ్ల్యు.డి వంటి శాఖలు ఉన్నాయి కాబట్టి ఈ పథకం కింద పనులు పారంభించడానికి అవకాశాలు ఏర్పడే ప్రసక్తి ఉండదని చర్చలలో అభిప్రాయపడారు

ఈ పథకం కింద సాధించిన ప్రగతిని ప్రణాళికా సంఘం అంచనా వేస్తుంది. అయినప్పటికీ, ఈ పథకం అమలులో లోపాలు తలెత్తకుండా చేయడం నుండి ఉన్నతాధికారులు ఒకరు రాష్ట్ర రాజధానులు నుండి ఉండాలని విరమించారు

ఈ పథకం అమలుకు ముందు సంవత్సరాలు సాలీనా 50 కోట్ల రూపాయలు వ్యయం కాగలదని అంచనా

చర్చలలో అనేక సూచనలు చేశారు ఉద్యోగావకాశాలను సృష్టించడానికి కేవలం కాకుండా, బాకీలను యూనిట్‌గా నిర్ణయించాలని ప్రధాన కార్యదర్శులు అభిప్రాయపడ్డారు. ప్రతిపాదకులు వందమందికి ఉద్యోగావకాశాలను కల్పించడంలో అవ్యయంగా పెట్టుకు బదులు దాని ప్రభావం బాగుంటుందనీ, అభిప్రాయపడినట్లు కూడా సూచించారు.

కూలీరేటు తక్కువగా ఉన్న ప్రాంతాలలో ఈ పథకాన్ని పారంభించాలనీ, పథకం అమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలనీ పథకం అమలులో వ్యత్యాసాలు ఎవైనా ఉంటే కొంత అనుభవం సంపాదించిన తర్వాత సర్దుబాటు చేసుకోవచ్చునని ప్రధాన కార్యదర్శులకు వివరించారు.

ఈ పథకంతోపాటు, అనావృష్టి నివారణ పథకాలు సన్నకారు రైతుల సహాయ కార్యక్రమం వంటి ఇతర సమస్యలను కూడా సమావేశంలో చర్చించారు.

దారిద్ర్య నిర్మూలనలో అన్నిపక్షాల సహకారం

రాయ్‌బరేల్లి సభలో ప్రధాని విజ్ఞప్తి

రాయ్‌బరేలి ఏప్రిల్ 13 (యు ఎన్ ఐ)

దారిద్ర్య నిర్మూలన కృషిలో అన్ని పక్షాలవారు ఉమ్మడిగా సహకరించాలని ప్రధాని ఇందిరాగాంధీ నేడు విజ్ఞప్తి చేసారు

ఎన్నికలలో విజయం సాధించిన అనంతరం తన నియోజకవర్గంలో వర్షం కురిసినదానికి నేడు ఇక్కడకు తొలిసారిగా వచ్చిన సందర్భంలో ప్రసంగిస్తూ ఆమె పైవిధంగా విజ్ఞప్తి చేసారు,

ఏదో ఒక వ్యక్తికో పక్షానికో కాదు దేశ అభివృద్ధి జరగడంలేదు అన్ని వర్గాల సహకారం లభించినప్పుడే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని విరోధి గాంధీ హాలులో జరిగిన గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆమె అన్నారు

రాయ్‌బరేలి వస్తూ అంతకు ముందు అమేఠీ విమానాశ్రయంవద్ద ఆమె హెలికాప్టర్ దిగినప్పుడు అత్యధిక సంఖ్యలో ప్రజలు స్వాగతం చెప్పారు.

వేతనాల స్తంభన ప్రసక్తి లేదని కేంద్ర మంత్రి ప్రకటన

బొంబాయి ఏప్రిల్ 13 (ప్రెటిఐ)

దేశంలో వేతనాల స్తంభన ప్రసక్తి వస్తుతానికి లేదని కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ ఆర్. కె ఖాడిల్కర్ నేడిక్కడ చెప్పారు

వేతనాల పెరుగుదలకు మధ్యలంకె ఏర్పరచడం. ధరల పెరుగుదలను అదుపులో పెట్టడానికి యత్నించడం ప్రభుత్వ ఆలోచనమని శ్రీ ఖాడిల్కర్ బొంబాయి కార్మిక సంఘాల యూనియన్ ఏర్పాటు చేసిన సమావేశంలో చెప్పారు

సమాజంలో శ్రేణి గతిలో మార్పు కొని రావడానికి ఉత్పాదక శక్తి పెరిగే విధంగాను, అన్నిస్థాయిలలో ఆర్థిక అసమానతలు తగ్గే విధంగాను చూడడం ప్రభుత్వ కర్తవ్యమని ఆయన అన్నారు.

మేనేజ్‌మెంటు స్థాయిలలో కార్మికులకు ప్రాతినిధ్యం కల్పించడమనే అంశాన్ని ప్రభుత్వం మాత్రం పాయంగా అంగీకరించినదనీ ఈ సమస్యపై పరిశీలన జరుగుతున్నదని మంత్రి చెప్పారు. రక్షణ పరిశ్రమల ఫ్యాక్టరీలవంటి కొన్నిరంగాల సంస్థలకు ఈ పథకం వర్తించదని కూడా ఆయన పేర్కొన్నారు.

పారిశ్రామిక సంబంధాలను పెరుగు పరచడం తదితర వివరాల గురించి శర్చ వివరించడానికి సమిలిత బ్రోడ్ యూనియన్ కేంద్రాన్ని నెలకొల్పడమనే ప్రతిపాదన వివిధ కార్మిక సంఘాల సహకారాన్ని కోరడానికై వచ్చేనెల కార్మిక సంఘాల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని శ్రీ ఖాడిల్కర్ తెలిపారు.

మంచి పొగాకుతో మంచి సిగరెట్టు
పనామా
ఒక మంచి సిగరెట్టు
నిపుణులచే శ్రేష్ఠమైన మంచి సువాసనగల క్రొత్త వర్జినియా పొగాకులను ఏరి చేయబడినది. అది మీ పనామా. అనుభవించి ఇతరులకు ఇచ్చుటకూ తగినది.

పంచాంగం

బుధవారం, ఏప్రిల్ 14

శ్రీ నిజ్ఞాత సంవత్సర చైత్ర కృష్ణ తదియ ఉదయం గం. 6.39 నిలు వరకు తరువాత చవితి అమావాస్య రాత్రి గం. 2.68 నిలు వరకు తర్వాత జ్యేష్ఠ పర్యం మూర్యోదయ తూర్పున గం. 5.37 నిలు నుండి ఉదయం గం. 7.16 నిలు వరకు

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ, వయోజనులకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్వీకృతులేవనకూ, కిరాణాలు సంబంధ వివరములకూ గృహ వసతియందు మార్పులకూ బందుమిత్రుల నుండి సహాయాపేక్షకూ శుభము కాదు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార ఒప్పందములకూ గృహములు కొనుగోలు చేయుటకూ ప్రయోజనములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్వీకృతులేవనకూ బహిరంగ సభలకూ శుభము కాదు

వ్యాపార రంగం:- నిండు బంగారములు, పాకులు షేర్లు దర తగ్గును నూనెలు నూనెగింజలు వ్రతి జనవరాశ యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

బుధవారం, 14 ఏప్రిల్ 1971

"పాయింట్-4" సమస్యలు—పాలకుల దక్షత

చిరకాలంనాటి సంగతి:- రెండు దశాబ్దాలకు ముందటిమాట:- అప్పటి అమెరికా ప్రెసిడెంట్, ట్రూమన్- "పాయింట్ 4" అనే పేరుతో ఒక భారీ పథకాన్ని రూపొందించి, యూరప్ ఆసియా దేశాలకు సహాయాన్ని అందించారు:- నాలుగు సూత్రాల పథకాన్ని "పాయింట్-4" ప్రోగ్రామ్ అన్నారు:- భాషలోకూడా నవ్య ప్రయోగాలు చేయడం అమెరికనులకు నరదా

ఇవాళ మన దేశపునర్నిర్మాణానికి జరుగుతున్న సంరంభానికి అలా నామకరణం చేయలేముగాని. ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను వర్గీకరించి "పాయింట్-4 యీతి బాధలు" అన వచ్చును

కేంద్రంలో క్యాబినెట్ మండలి రాజకీయ వ్యవహారాల కమిటి నిన్న [మంగళవారం] రాత్రి పొద్దుపోయిన తరువాత సమావేశమైనది:- ప్రధాని, సీనియర్ మంత్రులూ కూర్చుని అతి ముఖ్యమైన జాతీయ అంతర్జాతీయ రాజకీయ పరిణామాలను చర్చించి. పోలీసీ నిర్ణయాలను తీసుకునే కమిటీ అది:- క్యాబినెట్‌లో అంతర్భాగంకనుక, అసాధారణ విషయాలను పరిశీలించవలసిన అగత్యం ఏర్పడినప్పుడు సమావేశమవుతారు.

ఛర్చాంశాలు రహస్యమైనవి:- పెల్లడించే ప్రసక్తి ఉండదు:- బహుశా, విషయమేమిటో సన్నిహితులకు చూచాయగా తెలుస్తుంది:- బాంగ్లాదేశ్ విప్లవ పరిణామాలను చర్చించారట:- స్వతంత్రబాంగ్లా రిపబ్లిక్ ప్రభుత్వాన్ని స్థాపించినట్లు అమెరికా - వాయుకులు ప్రకటించారు:- తాజా పరిణామం:- షేక్ ముజిబుర్ రహమాన్ అధ్యక్షతన శ్రీ తాజుద్దీన్ అహమ్మద్ ప్రధానిగా, మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారట

బాంగ్లాదేశ్ విప్లవం వరాకాష్ఠనందుకుంటున్నది.- మన ప్రభుత్వం యింతవరకూ పొసుగుతూ ప్రకటనతో ఆగిపోయింది:- అంతకన్న చేయగలిగినదిలేదు:- అగ్రరాజ్యాలతో సంప్రదింపులు కొనసాగిస్తున్నది:- పాక్ నియంతల రాక్షసప్రవర్తనను అరికట్టడానికి ముందుకువచ్చి చర్య తీసుకునే ఆలోచన యింత వరకూ అగ్రరాజ్యాలకు రాలేదు:- రష్యా వరిపాలకులు మాత్రం యాహ్యా ఖాన్ దురాగతాన్ని నివారించడానికి దివ్యమాటిక్ పరిధిలో కొంత కృషి చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన పాలసీ నిర్ణయాలు తీసుకోవలసిన అగత్యం ఏర్పడింది.

మన పాలకులు ప్రస్తుతం "పాయింట్-4" సమస్యలను ఎదుర్కొంటున్నారు:- అన్నీ ముఖ్యమైనవి:- తక్షణ పరిష్కారాన్ని కోరుతున్నవి.

చర్చితదర్శన దోషానికి పాల్పడినా, బాటని క్రోడీకరించడం అవసరం.- ఎంచేతంటే అన్నింటికీ లంకెలున్నాయి:- గొలుసు వలె తయారై దేశం మెడకు చుట్టుకున్నాయి:- పదేపదే పేర్కొనడం తప్పనిసరి అవుతున్నది.

"పాయింట్-4" సమస్యా సముచ్చయం యిది:- (1) ద్రవ్యోల్బణం, అధికధరలు, సమ్మెలు, ఆందోళనలు, ఉద్యమాలు.- (2) ఆర్థిక రంగంలో శాసనాలకి పొచ్చుతున్న అవ్యవస్థ:- ఎన్ని ప్రణాళికలు నిర్వహించినా, దినదిన ప్రవర్ధమానమవుతున్న నిరుద్యోగుల సంఖ్య:- తద్వారా వృధాఅవుతున్న మనుష్య శక్తి:- ఒకవంక వ్యవసాయ, పారిశ్రామిక, రంగాలలో ఉత్పత్తి పెంచితేగాని ఆర్థికప్రగతి అసాధ్యమని పొద్దరిస్తున్న ప్రభుత్వం మరొక వంక నిరుద్యోగుల ఉపాధికల్పన ప్రయత్నంలో అనుసరిస్తున్న "శాఖా చంక్రమణ" విధానాలు:- (3) బార్డిక ప్రణాళికల నిర్వహణకు వనరుల సేకరణ దుష్కరమవుతున్నకొలదీ, పన్ను భారాన్ని ఎక్కువ చేయడమొక్కటే శరణ్యమని భావిస్తున్న ప్రభుత్వం:- తత్ఫలితముగా ఉంటా ప్రకోపిస్తున్న ద్రవ్యోల్బణం, అధికధరలు:- సామ్యవాద సమాజ నిర్మాణం పేరిట చిట్కా ప్రయోగాలు మినహా, ఫలవంతాయక విధానాల అనుసరణకు వెనుకాడుతున్న ప్రభుత్వ ద్వంద్వవిమానాలు:- (4) ఇన్నింటి మధ్య అకస్మాత్తుగా ఇరుగాసలంటబడి హఠాత్తుగా సెగలూ పెడబిమ్మి. అన్ని కార్యక్రమాలనూ తారుమారుచేసే స్థితిని చేకూరుస్తున్న బాంగ్లా విప్లవం

బాంగ్లాదేశ్ ప్రజలవల్ల మనదేశంలో అత్యుదయ భావులందరికీ నిండు సానుభూతి ఒక్కటేగాక, సంఘీభావమూ, సహాయం చేయాలనే తహతహా, ఉన్నాయి:- షేక్ ముజీబుర్ రహమాన్ అధ్వర్యంలో కొనసాగుతున్న విప్లవాన్ని అణచివేయడం పాక్ నియంతల తరంకాదు:- సర్వతంత్ర స్వతంత్ర బాంగ్లాదేశం ఆవిర్భవించడం తథ్యం:- పాకిస్తాన్ విచ్ఛిత్తి తథ్యం:- యీలోగా ఎంత దారుణ మారణ హోమం అవసరమనేదే ప్రస్తుతానికి తెలియదు;- తాను ప్రవహింప చేస్తున్న రుధిరనదిలోనే యాహ్యాఖాన్ మునిగిపోతాడు.

ఒక్కసారిగా మనదేశానికి ఎన్నో సమస్యలు వచ్చిపడ్డాయి:- పాలకుల రాజ్యతంత్ర దక్షతకు యిది పరీక్షాసమయం. ప్రజలకు ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని చేకూర్చాలి:- నిరుద్యోగసమస్యను పూర్తిగా నిర్మూలించడం అసాధ్యంగాని, ఉపాధికల్పన పథకాలు వెంటనే అమలు జరగాలి:- ద్రవ్యోల్బణాన్నీ, అధిక ధరలనూ సత్వరం అరికట్టాలి:- ఇవన్నీ ఆదేశిక సూత్రాలవలె ధ్వనిస్తాయి.

"పాయింట్-4" లో చివరి సమస్య విజృంభిస్తే, తక్కిన మూడు సమస్యల పరిష్కార కార్యక్రమాలు వాయిదావేయతాయి:- కిడెంబి మేలెంచమని సామెత:- అందువల్ల అన్నింటికీ సంసిద్ధంగా ఉండడం అవసరం;- అటు కాశ్మీర్ రక్షణ విషయంలో జాగరూకత వహిస్తూ. ఇటు బాంగ్లాదేశ్ స్వతంత్ర రాజ్యావతరణపట్ల స్పష్టమైన పాలసీ నిర్ణయాలకు వచ్చి, గృహసమస్యల విషయంలో కేంద్రప్రభుత్వం నిర్దిష్ట కార్యక్రమాలనుచేబట్టాలి. "పాయింట్-4" ను యింకా విపులీకరిస్తేగాని గొలుసు స్వరూపం స్పష్టంగా కనబడదు.

ఖర్మాట సమాజం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (యు ఎన్ ఐ)

ఈరోజు మెరిసే బట్టలలోపల కొందరు బక్కచిక్కి సమావేశమై ఒకనిర్ణయం పెట్టుకున్నారు. పెట్టుకుని అది అంతర్జాతీయ సంస్థగా వర్ధిల్లారు. నవంబరులో ఎక్కడెక్కడి బట్టతలల వారంతా ఏకం కావాలని ఒక పిలుపు కూడా ఇచ్చారు.

దీనిలో ఇటీవల అందరూ ఈ వెలమొదటివారంలోనే ఏప్రిల్ పన్నెండు పట్టుకున్నారు- ఈ సంఘం అవతరించింది సంఘానికి 4గి సూత్రాలతో కూడిన ఒక నిబంధనావళిని రూపొందించుకున్నారు ఈఅంతర్జాతీయసంస్థ "వధాన కార్యస్థానం భారతరాజధానియైన ఢిల్లీలో ఇంద్రవలిసు" అని నిబంధనలలో పొందుపరుచుకున్నారు.

ఇరవైఒక్క సంవత్సరాలు నిండిన పురుషులెవరైనా ఈసంఘంలోచేరవచ్చు. బట్టతల సమాజమైనదే ఉండాలి సత్కుడు కాదలచిన వ్యక్తికి బట్టతల ఉండిదమే కాకుండా సచ్ఛీలుడెకూడా ఉండాలి

ఈసంఘం సంస్థాపకుడు శ్రీ ఎస్ ఎ ఖుజన్. ఆయనే సంఘం సెక్రటరీ జనరల్‌గా వ్యవహరిస్తున్నారు

"ఇదేదో నోరూరూనికి పెట్టుకున్న తమాషాఅనుకునేవేమీకాదు: సంఘాన్ని వృద్ధిలోకితీసుకురావడానికిగట్టిగా పని చేస్తాము"అన్నారు శ్రీఖుజన్. బట్టతల సంఘ యు ఎస్ ఐ విలేకరితో

గర్వం ధాతికి ఉనికిలేదట అంటేలా తలఎదిదిలాడకికాగా కనిపిస్తే కొట్టుకుపోవంది అలివాడం లేయడం ఈసంఘం సిద్ధాంత ఆధారం.

కేంద్ర గృహనిర్మాణ పట్టణాభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఐ. కుమార్ ఈ వెల24వతేదీన ఈఉత్సవాల సమారంభానికి ప్రారంభోత్సవంచేయడానికిఅంగీకరించారట

సోషలిస్టు కార్యక్రమాల సత్వరఅమలుకై యూత్ ఫోరమ్ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 18

పట్టణ అస్తులపై పరిమితి విధింపు చూసంస్కరణలు. ఆదాయంపై పరిమితి విధింపు ఎటువంటి నష్టపరిహారంచెల్లించకుండా ప్రభుత్వపరం చేయడం మొదలైన జరుగుతున్నాయి. సోషలిస్టు యూత్ ఫోరమ్ రాష్ట్ర శాఖ నిర్ణయ తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

"సోషలిస్టు కార్యక్రమాన్ని ఎట్టి మినహాయింపులు లేకుండా, సత్వరం అమలు జరుపాలని కూడా మరొక తీర్మానంలో పేర్కొన్నది.

ప్రస్తుత విద్యావిధానంలో శీఘ్రమైన మార్పులు చేయాలని విద్యుద్యోగ సమస్య పరిశీలనకు ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని నేడు జరిగిన సోషలిస్టు ఫోరమ్ ప్రతినిధుల సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో సూచించారు

మారుతున్న కాలానికనుగుణంగా ప్రజల అవసరాలను తీర్చేందుకు అనుగుణ్యంగా ఉండే విధంగా విద్యావిధానంలోమార్పులు చేయాలని వీరు సూచించారు

సోషలిస్టు లక్ష్య ఫలానమైన విద్యా విధానాన్ని రూపొందించాలని ప్రస్తుత పాఠ్య ప్రణాళికను సవరించాలనీ పాఠ్య పుస్తకాలను, విద్యా బోధనా పద్ధతులను మార్చాలనీ విద్యాసంస్థల నిర్వహణలో వివిధ స్థాయిలలోను విద్యార్థులకు ప్రాతినిధ్యం కలిపించాలనీ కోరుతూ ఈ సమావేశంలో ఆమోదించినమరొకతీర్మానంలో పేర్కొన్నారు.

యువకులకు అత్యధికంగా ఉద్యోగావకాశాలు కల్పించే విషయమై పరిశీలించేందుకు ఐదుగురు నిపుణులు గల ఒక సంఘాన్ని నియమించే ప్రతిపాదనను సభ్యులు ఆమోదించారు. ఈ నిపుణుల సంఘం విద్యుద్యోగ సమస్యను క్షుణ్ణంగా అన్ని కోణాలనుండి పరిశీలించి మూడు మాసాలలోగా నిర్దుష్టమైన సూచనలు యుక్తంగా సిఫారసును సమర్పించాలని కూడా వారు సూచించారు

బంగ్లాదేశ్ విమోచనోద్యమానికి ముద్దతును తెలవుతూ ముజిబుర్ రహమాన్ నాయకత్వాన గల అవామీలీగ్ ప్రభుత్వాన్ని బంగ్లాదేశ్ వజల శాస్త్రవ ప్రభుత్వంగా గుర్తించాలని మరొక తీర్మానంలో వారు విజ్ఞప్తి చేశారు

ఈ ఏడాది కొత్తగా పదిక్షేత్ర ప్రచారశాఖ కార్యాలయాలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 18

ఈ ఆర్థిక సంవత్సరంలో పది క్షేత్ర ప్రచారశాఖ కార్యాలయాలను కొత్తగా ఏర్పాటుచేసి అవకాశాలున్నాయి ప్రస్తుతం దేశం మొత్తంమీద 177 కార్యాలయాలు పనిచేస్తున్నాయి ఈసందర్భంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తదితర వివరాలూ గురించి మారుమూలలోని కొండప్రాంతాల ప్రజలకు తెలియజేయడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు కొన్ని క్షేత్ర కార్యాలయాలను నిర్దిష్టమైన ప్రాంతీయ అవసరాల దృష్ట్యా ఇతర ప్రాంతాలకు మారుస్తారు

నిన్న ఇక్కడ ప్రారంభమయిన క్షేత్ర ప్రచారశాఖ పౌరతీయ అధికార్ల సమావేశంలో ఈవివరాలు వెలడిఅయినాయి జాలుగు రోజులపాటు జరిగే ఈసమావేశాన్ని కేడియా సమాచారమంత్రిత్వశాఖ కార్యదర్శి ప్రారంభించారు. అభివృద్ధిచెందుతున్న ప్రజాస్వామ్యదేశంలో ప్రచారప్రాధాన్యం గురించి ఆయన ఆమ ప్రసంగంలో పేర్కొన్నారు ఈ క్షేత్ర ప్రచారశాఖ కార్యాలయాలు ప్రజలతో సత్సంబంధం కలిగిస్తున్నాయని అందువల్ల ప్రభుత్వానికి ప్రజలకూమధ్య వారధిగా ఇవి వ్యవహరించ వచ్చునని ఆయన అభిప్రాయపడారు.

దినపత్రికలు వ్యవస్థాయార నమాయక వ్యవసరాలు అమలు జరిపే కార్యక్రమాలలోనూ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి సౌకర్యాల కల్పనకూ ఇరాంటి ఇతర అంశాలకూ సంబంధించి విర్యహించ బడుతున్నారైన కార్యక్రమాలతోనూ క్షేత్ర ప్రచారశాఖవారి ప్రచార కార్యక్రమాలను సమన్వయ పూర్వకంగా అమలు జరపడానికి వీరు తమ సూచనలు ఈసమావేశంలో చర్చిస్తారు.

ఆయా విషయాలకు సంబంధించిన వివరాలను సమగ్రపరంగా సేకరించి, ప్రాంతీయ కార్యాలయాలకు, ప్రధాన కార్యాలయానికి ఎప్పటికప్పుడు తెలియజేసే ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తారు. దీనాభివృద్ధిని గురించిన సమాచారాన్ని మారుమూల ప్రాంతాలలో ప్రచారం చేయవలసిన ప్రత్యేకావసరం దృష్ట్యా, క్షేత్ర ప్రచారశాఖ అధికార్లందరికీ ప్రత్యేక శిక్షణ చెల్లించాలని ఈ సందర్భంలో అభ్యర్థించారు

సహకార ఉద్యమాన్ని పటిష్టం చేయడానికి 7 అంశాల కార్యక్రమం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (యు ఎన్ ఐ)

భారతదేశంలో సహకార ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి సహకారసంఘాలను ఆర్థికంగా నిలదొక్కుకునే సంస్థలుగా చేయడానికి అంతర భారతీయ సహకార మహాసభ ఏడు అంశాల కార్యక్రమాన్ని ప్రతిపాదించినది

దేశంలోని వివిధ సహకార సంస్థల నుండి ఈమహాసభకు రెండువేల మంది ప్రతినిధులు హాజరయినారు ప్రతినిధులలోను ఒక గ్రామాన్ని సహకార గ్రామంగా పరిగణించి బహుళార్థ సాధక సహకార సంఘంద్వారా దానిని అన్నివిధాల అభివృద్ధి పరచాలని ఈ మహాసభ నిర్ణయించినది ఇది ఆదర్శ సహకార గ్రామంలోని ప్రతి గ్రామస్థునికి ఉత్పత్తి రవాణా మార్కెటింగ్ మొదలయిన కార్యకలాపాలలో సంబంధం ఉండేలా దేశ్యాలు. గ్రామంలో మిగులుగా లభ్యమయ్యే ఆహార ధాన్యాలు ముడిసరుకులను సహకారసోర్స్ ద్వారా విక్రయం చేయించుచారు ఈ సహకార సోర్సును ఆగ్రామానికి సమీపంలో ఉండే పట్టణంలో ఏర్పాటు చేస్తారు

సహకార సంస్థలను నిర్వహించే వారికి ఒక సవర్తన నిబంధనావళిని నిర్దిష్టంచేయడానికికూడా ఈమహాసభ తీర్మానించినది. ఈసవర్తనా నిబంధనావళిని అమలుపరచడానికి అవసరమైన చర్యలనుకూడా తీసుకుంటారు గ్రామీణ యువకులకు సహకార సంఘాల నిర్వహణలో శిక్షణఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలను పెంపొందింపచేస్తారు

పూర్తికాలపు డైరెక్టర్లు లేకపోవడంవల్ల సహకార సంఘాలలో అనమర్థత పేరుకొనిపోతున్నదని ఒకవ్యక్తి పెక్కు సహకార సంఘాలలో డైరెక్టరుగా ఉండటంకూడా సహకార సంఘాలలో లోపాలు పెరుగుటకు కారణమని ఈలోపాలను నివారించాలని ఈ మహాసభ అభిప్రాయపడినది

భేరంలో సహకార సంఘాలకు జాతీయ సహకార సంఘం కేంద్రసంస్థగా ఉండాలనికూడా ఈ మహాసభలో నిర్ణయాన్ని తీసుకున్నారు.

జిల్లా నగరాల కల్చరల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

హైదరాబాద్, ఏప్రిల్ 18

జంటనగరాల కల్చరల్ అసోసియేషన్ సమావేశం హాలీబండాలో శ్రీ కాటం యాదయ్యగౌడ్ అధ్యక్షతన జరిగింది

నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికయ్యారు

అధ్యక్షుడు మహమ్మద్ అక్బర్, ఉపాధ్యక్షుడు ఎం. ఎ హమీద్, జనరల్ కార్యదర్శి సులాన్‌చంద్ సహాయకార్యదర్శి మహమ్మద్ జహాన్, కోశాధికారి మహమ్మద్ యాదుల్లా

సిబ్బంది సమ్మె వల్ల విశాఖ ఆసుపత్రి నుండి రోగుల పంపివేత

విశాఖపట్టణం, ఏప్రిల్ 18 (యు.ఎన్ ఐ)

పట్టభద్రోద్యోగులతో పాటు విశాఖపట్టణము ఆసుపత్రి సిబ్బంది కూడా సమ్మెలో పాలొనడంతో పెక్కు మంది రోగులను నేడు ఆసుపత్రి నుండి పంపించి వేశారు

పట్టణంలో బస్సులు నడిపేవారు కార్యాలయం నుండి సమాధానంలేదు. నేడు జరుగవలసిన పాఠమిక తరగతుల విద్యార్థుల పరీక్షలను వాయిదా వేశారు

రేవులో ఉన్న అనేకమంది హామాలీలు కూడా అవసరంగా సమ్మె జరుగుతున్న కార్యాలయాలలో పనిక నియమించారు విశాఖపట్టణం జిల్లాలో దాదాపు 96 శాతం ఉద్యోగులు సమ్మెలో పాలొన్నట్లు అధికారులు తెలియజేశారు

ప్రజాసమితికి 'పార' గుర్తు కేటాయింపు

హైదరాబాద్, ఏప్రిల్ 18 (ఎ ఎన్. ఎస్.)

గదలిన పార్లమెంటరీ ఎన్నికలలో తెలంగాణా ప్రజాసమితికి నిర్దిష్ట శాతం వోట్లు వచ్చాయి గనుక సమితికి పరిగణనిచ్చి ఎన్నికల కమిషన్ పారగుర్తును శాశ్వత ప్రాతిపదికపై కేటాయించినది

కేరళ విద్యుచ్ఛక్తి బోర్డులో సంఖ్యామైన ఫైళ్ళు గల్లంతు

త్రివేండం, ఏప్రిల్ 18 (పి టి ఐ)

ఒక కంట్రాక్టరుకు విధించిన జరిమానల 18వేల రూపాయల బాకీవారు పైళ్ళు కనబడుటలేదన్న కారణంగా కేరళ విద్యుచ్ఛక్తి బోర్డు వసూలు చేయలేదు.

పబ్లిక్ అకౌంట్స్ కమిటి రాష్ట్ర విధాననభకు సమర్పించిన తాజా నివేదికలో ఈ విషయం వెలడించారు.

బోర్డు కార్యనిర్వహణాధికార్ల శ్రద్ధతలో ఉండే ముఖ్యమైన పైళ్ళు కూడా కనిపించకపోవడం దీనిని గురించి ఏమీ జరుగకపోవడం "ఆశ్చర్యకరమని" కమిటి నివేదికలో పేర్కొన్నారు.

ఈ కేసుమీద పునఃపరిశీలించి ఇందుకు బాధ్యులెవరో నిర్ణయించాలని కమిటి కోరింది.

రాష్ట్ర నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సమ్మె

(1 వ పేజీతరువాయి)

సంఘం అధ్యక్షుడు శ్రీ వి ఓదయ్య హైదరాబాద్ ఇంజనీర్ల సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ నర్సింహారెడ్డి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ రామనుబ్బారావు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేసారు

శ్రీ ఎస్. టి కిన్నెర్వు ప్రధాన కార్యదర్శిగా గల విద్యుద్వ్యక్తి బోర్డు సిబ్బంది సంఘం రేపటి నుండి సమ్మెలో పాల్గొనడానికి నిర్ణయించిందనీ, జిరో అవర్ ఎకనామిక్స్ స్టూడెంట్స్, ఉద్యోగులు నేడు సమ్మెలో పాల్గొన్నారనీ, వీరు ప్రకటించారు

తెలంగాణా జిల్లా లన్నింటిలోను సమ్మె విజయవంతంగా కొనసాగినట్లు కార్యదర్శి అందాయని వారు ప్రకటించారు

లక్షమత్కంలో సమ్మెను కొనసాగించవలసిందని వారు విజ్ఞప్తి చేసారు

నిజామాబాద్

నిజామాబాద్‌లో 75 శాతం ఉద్యోగులు నేడు సమ్మెలో పాల్గొన్నారని ఎన్ జి ఓల సంఘం జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ జి హనుమంతరెడ్డి నేడొక ప్రకటనలో తెలిపారు కొందరు రేపటి నుండి సమ్మెలో పాల్గొనడానికి నిరాకరించినట్లు ఆయన తెలిపారు

జిల్లా మొత్తంలో ఉపాధ్యాయులు 96 శాతం సమ్మెలో పాల్గొన్నారని జిల్లా ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ బి ఎన్ వర్మ తెలియజేసారు

ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి ప్రకటన

నూటికి నూరు శాతం ఉపాధ్యాయులు సమ్మెలో పాల్గొన్నారని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియజేసారు. సమ్మెలో పాల్గొన్నవారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల అయోమయస్థితి

హెచ్ ఎస్ సి బోర్డు ఉద్యోగుల సమ్మెలో పాల్గొంటున్నందువల్ల ఎస్. ఎస్. సి పరీక్షలకు వెళ్లే విద్యార్థుల హాలు టిక్కెట్లను ఇంకా అయా పాఠశాలలకు పంపించడం జరగలేదనీ అసలు పరీక్షలు సకాలంలో జరుగుతాయా లేదాయని తీక మక పడుతున్నారని ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ ఏ. రామనుబ్బారావు అన్నారు.

సమ్మె ఇదే విధంగా కొనసాగేపక్షంలో పరీక్షలు కొనసాగడం దుర్లభమనిఆయన తెలియజేసారు

కొరికల పొదవతు బకమత్కంలో వ్యవహారాలని ఆయన ఉద్యోగులకు విజ్ఞప్తి చేసారు

నగరంలో 96 శాతం సమ్మె విజయవంతమైనదని ఉపాధ్యాయ సంఘం నగర శాఖ కార్యదర్శి శ్రీ ఎమ్ గోపాల్ ఒక ప్రకటనలో వెలియజేసారు 7వ తరగతి పరీక్షా పత్రాల దిద్దుబాటుకు ఉపాధ్యాయులు ఎవరూ హాజరుకాలేదని ఉపాధ్యాయసంఘం నగరశాఖ అధ్యక్షుడు శ్రీ కె. గోపాల్ తెలిపారు.

సమ్మె పూర్తిగా విజయవంతమైనదని ఉపాధ్యాయ సంఘం సికింద్రాబాద్ సెక్రటరీ కార్యదర్శి శ్రీ భాగ్యరెడ్డి ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. జనార్దన్‌రావు, నగరశాఖ కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

ఎన్.జి.ఓ. నాయకులహర్షం

రెండవరోజు సమ్మెలోపాలొని సమ్మెను విజయవంతం చేసినందుకు హైదరాబాద్ జిల్లా ఎన్ జి ఓ ల నాయకుడు శ్రీ స్వామి నాథమ్ తెలంగాణా విభాగం కార్యదర్శి ఎన్నుల కార్యాలయ సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ జి. ఆర్ విశ్వేశ్వర్, సర్వే సెటిల్‌మెంట్ సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ జి సత్యనారాయణ ఎన్ జి.ఓల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ డి. పి. సత్యపా చేసిన పేర్కొని ప్రకటనలో హర్షాన్ని తెలిపారు

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూ దేవస్థాన సంఘం కన్వీనర్ శ్రీ కె ఎస్ ఎస్ మూర్తి, వి ఆర్. కె. మూర్తి, మెకానికల్ వర్క్ షాప్ సిబ్బంది ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ జె అల్ ఫెడ్ పేర్కొని ప్రకటనలు చేసారు.

విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది

విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది పూర్తిగా సమ్మెలో పాల్గొన్నారని సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్‌సింగ్ ఒక ప్రకటనలో తెలియజేసారు ఉద్యోగుల ఐకమత్యతపట్ల అయిన హర్షాన్ని వ్యక్తపరిచారు అధికారుల పదిరింపులకు లొంగరాదని ఆయన ఉద్యోగులకు విజ్ఞప్తి చేసారు.

నేడు ఉద్యోగ సంఘాల సమాఖ్య సమావేశం

ఉద్యోగుల సమ్మె పరిస్థితులనుండి ఉద్యోగి సంఘాల సమాఖ్య ప్రతినిధివరం నేడు రాష్ట్ర అధికారుల మంత్రి విజయభాస్కర రెడ్డికి వివరించినట్లు సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎమ్ ఏ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేసారు.

ఎన్.జి.ఓల కోర్కెలను పరిశీలించవలసిందని ఈ ప్రతినిధివర్గం మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు.

ఉద్యోగుల సమ్మె విషయమై చర్చించేందుకు ఐ ఎన్.టి యు సికి అనుబంధంగా ఉన్న అన్ని ట్రేడ్ యూనియన సమావేశం రేపు బ్యాచలర్స్ క్వార్టర్స్‌లో జరుగుతుందని ఆయన ఈ ప్రకటనలో తెలియజేసారు.

భద్రాచలంలో బ్రహ్మోత్సవాలు

ఆర్యా

భద్రాచలంలో బ్రహ్మోత్సవాలు పూర్తి అయినాయి ముఖ్యమైన ఉత్సవములు గడుచుసేవ ఎదురుకోలు కళా జోత్సవం రథోత్సవం జరిగినవి అధికారుల దృష్టిలో ఉత్సవములు గాక యాత్రికులు కూడ తమ యాత్రముగాజరిగినా యాత్రికులు కూడ తమ దాలా బాధలు పడారు వారు నిల్వ వీధి లేక దెల్ల కోది గట్టల కింద గోదావరి ఒడ్డున కాలక్షేపము చేసిరేగాని తాత్కాలికముగ వందిళ్లు గుడిసెలు తదితర ఏ విధమైన ఏర్పాట్లు దేవస్థానము వారు గాని సర్కారు వారు గాని ఏర్పాటుచేసి యుండలేదు కొద్ది ఏర్పాటు లేసినా అవి వారి సిబ్బంది మాత్రమే సరిపోయినవి. కలరా సూదులను శుభ్రము చేయక వాడి వెడుచున అనేక మంది యాత్రికులు జ్వరములు తగిలినవి దర్శ దర్శనము అనేది కిలోమీటర్లలో లేనేలేదు దినమునకు 2 పర్యాయములు కొద్ది కాలములో దర్శ దర్శనము ఏర్పాటు చేసినా, అది నామకార్థమే గాని అచరణలో జరగలేదు దేవస్థానము సిబ్బంది తుపాకులతో వున్న పోలీసులు యాత్రికులను భయపెటి దర్శ దర్శనము చేసుకొనుచు సరోదించి అవమానించారు చాలా మంది యాత్రికులు దర్శదర్శనము లేక తిరిగి పోయారు దేవాదాయ మంత్రి దేవాదాయకమిషనర్ ఇప్పటికి 4వ తేదీన నిద్రిస్తే బారికి దేవస్థానము వారిచ్చిన మర్యాదలనందుకొని వెళ్ళిరేకాని ఈవిషయములను విచారించుకొంటే దక్కలేదు ఏరీ దేవస్థానమువారు యీవిషయములను తప్పనిసరి లేక జాగ అనుమతి పొందక దర్శ దర్శనము లేకుండాచేసినట్లు తెలియదు యాత్రికులవల్ల బలవంతముగా గుంజిన పైకము దేవస్థానంవారి పౌకర్యములకు ఉపయోగ పెట్టకుండా పోవటం జరగుచున్నదని ఉపయోగించుచున్నారేగాని యాత్రికుల సౌకర్యమునకు ఏమాత్రము ఉపయోగించుచులేదు. ఇంకనేమను యాత్రికులు ప్రజల ఆందోళన సాగించి యీరోజులు దినమునకు 12గంటలకాలము దర్శ దర్శనమునకు తేలాయింపే విధంగా ఒత్తిడి తేవాలని కోరుతున్నాము.

ఎం. సుబ్రహ్మణ్యం

ఒంగోలు

* * *

పి. యు. సి. ఫలితాలు ప్రకటించాలని విజ్ఞప్తి

ఆర్యా!

పి యు సి పరీక్షలు ఎరిగి దాదాపు మూడు నెలలు కావచు చున్నది కాని ఇంతవరకుకూడా ఫలితాలు ప్రకటించలేదు. ఇప్పటికే తెలంగాణా ఆందోళన సందర్భమున ఒక సంవత్సరం చదువు తప్పి పోయినది. పై చదువులు చదువు వారు బాలా ఇబ్బందులకు గురికావలసినన్నున్నది.

వారము రోజులలో ఫలితాలు ప్రకటించని ఎడల తీవ్రపరిణామాలు ఏర్పడే అవకాశముంది కాబటి ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారులు దీనివై తక్షణమే దర్యగ్రహించి ఫలితాల త్వరలో వెలువడే విధంగా ప్రకటించగలరని ఆశిస్తున్నాము.

ఎ. శ్రీనువాసురెడ్డి

పరివూర్ణాధారి

తదితరులు

విశాఖపట్నం.

* * *

నార్సింగి గ్రామంలో మంచినీటి ఇబ్బంది

ఆర్యా,

హైదరాబాదు జిల్లాలోని నార్సింగి గ్రామవాసులు మంచినీటికి కొన్ని తరాలనుండి ఇబ్బందులకు గురవుతున్నారు తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతములలో నార్సింగి గ్రామముఒకటి ఈఎండాకాలంలో మామూలుగా అయితే ఉప్పునీరు కూడ సరిగా దొరుకుటలేదు ఇక్కడికి మూడు మైళ్ళ దూరములో ఉస్మాన్‌సాగర్ గండిపేట ఉండి కూడా ఈ గ్రామస్థులు మంచిన

సింహళంలోని అటవీ ప్రాంతాలు తీవ్రవాదుల వశమైన సూచన

సింగపూర్‌నుండి సైనికులకు ఆయుధాలసరఫరా: సహాయానికై అమెరికాకు కొలంబో విజ్ఞప్తి

కొలంబో ఏప్రిల్ 13
(పి.టి.ఐ.)

సింహళంలోని పలు అటవీ ప్రాంతాలు రబ్బరు తోటలు తోటల ప్రాంతాలు తిరుగుబాటు దారుల ఆధీనంలో ఉన్నట్టు ఉత్కృష్ట తలిసినది.

కొలంబోకు 160 కిలోమీటర్ల దూరాన మొహోవద్ద తిరుగుబాటు దారుల ప్రధాన స్థావరం ఉన్నదనీ సింహళ ప్రభుత్వ సౌధభవనం అధికార వర్గాలవారు తెలిపారు.

ఆ దాడిలో 20 మంది గెరిలాలు మరణించారనీ ఎలుపురు గాయపడ్డారని అధికార వర్గాలవారు చెప్పారు

ఆ దాడిలో పలు సహాయ పరికరాలు ఆయుధాలు దొరకిపట్టుకూడా వారు చెప్పారు ఆ ప్రధాన కార్యాలయానికి దెబ్బలలో ఒక కారు కూడా ఉన్నది

కొలంబోకు సుమారు 65 కి.మీ మీటర్ల దూరంలో కోస్టామ్ బాగావద్దకల తిరుగుబాటు దారుల స్థావరాలపైకూడా ప్రభుత్వ బలాలుదాడి జరిపాయి. అక్కడికూడా ఆయుధాలు, సాహిత్యమూ ప్రభుత్వబలాలు పశ్చిమచుకున్నాయి.

సింహళ తిరుగుబాటును అణచివేసే నిమిత్తం ప్రభుత్వానికి వచ్చిన ఆయుధాలను, మందుగుండు సామగ్రిని సింగపూర్ నుండి బ్రిటిష్ సైనికాధికారులే విమానాల ద్వారా సరఫరా చేసినట్లు సింగపూర్‌లో వెస్ట్యవనీయ వరాల ద్వారా తెలిసినది

సింహళ ప్రజల ఉగాది సమీపిస్తున్న దృష్ట్యా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసే నిమిత్తం గెరిల్లాలు పోరాటం ప్రసారానికి విరమించినట్టు కనిపిస్తున్నదని నేటి నిష్టబ్ధతపై అధికారులు వ్యాఖ్యానించారు.

కొన్ని ప్రాంతాలలో నేడు కర్ఫ్యూ సడలించారని అధికారవర్గాలవారు తెలిపారు

మొత్తంమీద పరిస్థితి సమాధానకరంగానే ఉన్నదని ఒక మంత్రి అన్నారు.

తీవ్రవాదుల ఉద్యమాన్ని అణచివేసే నిమిత్తం ఆరు హెలికాప్టర్లను, విడి భాగాలను సరఫరా చేయవలసినదిగా అమెరికాను సింహళ ప్రభుత్వం కోరినట్టు అధికారవర్గాల వారు చెప్పారు

దేనియాయా అనే చోట అత్యంత సంపన్నుడైన ఒక డాక్టర్‌ను కాల్చివేసారు.

పోలీసులు ఆ డాక్టర్ చికిత్స చేస్తున్నారు. తీవ్రవాదులు జరిపిన ఆ దాడిలో ఇద్దరు పోలీసులు కూడా మృతి చెందారు

ఒక యూనిలీగ్ నాయకుని కొంత మంది వ్యాపారులను కమ్యూనిస్టు పార్టీ నాయకులలో ఒకరినీ అరెస్టు చేసినట్టు అభిజ్ఞ వర్గాలద్వారా తెలిసినది

కొన్నిప్రాంతాలలో తప్ప ముఖ్యంగా కెగాలాలలను మినహాయిస్తే మొత్తంమీద పరిస్థితి అదుపులోనేనన్నదని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

తోటపని వారికి పిలిచినంత త్వరలో వేతనాలు చెల్లించడానికి ఏర్పాటు జరుగుతున్నదని ఆ ప్రతినిధి తెలిపారు

ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అందువల్ల కార్మికులకు ఇతోధికంగా సహాయం అందజేయడానికి కూడా ప్రభుత్వం చర్చలు గైకొంటున్నది,

ఆస్తి కోసం తమ్ముని హత్య

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్ ఏప్రిల్ 13

ఆర్మూర్ తాలూకా జెట్రాం గ్రామశివారులోని ఒక బావిలో నుంచిలో బంధించి ఉన్న ఒక యువకుని మృతదేహాన్ని పోలీసులు ఇటీవల కనుగొన్నారు అయితే ఆ వెంటనే తల లేకుండా శవం మొండెము మాత్రమే ఉన్నందున మృతి చెందిన వారు ఎవరు ఉంటారో పోలీసులకు మొదలో అంతు చిక్కలేదు శవాన్ని పోస్టుమార్టంకోసం పంపించి ఈవిషయంలో దర్యాప్తు జరుపగా మృతుని కి సంబంధించిన సమాచారం వెల్లడైనది ఈ మొండాన్ని గతనెల 22వ తేదినుండి వారి తలియకుండా పోయిన ఆర్మూర్ తాలూకా, పిప్పిరి గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువకుడు మంథని చిన్నయ్యదిగా గుర్తువట్టారు ఈ సందర్భంగా మృతుని అన్న య్య మంథని నర్సయ్య, భావమరది రొతుసదని గంగారాంను పోలీసులు అరెస్టుచేసి విచారించగా మంథని చిన్నయ్యను హత్యచేసినట్లుగా నర్సయ్య ఒప్పుకున్నాడు మృతుని తలకాయను ఒక దుప్పటిలో పెట్టి కొంత మట్టి, మొరం సంపి గట్టిగా బంధించి బావిలో పడవేసినట్టు వారు చెప్పారు. మొరం, మట్టి జరుపుచేత తల నీట ఉపరితలంపై తేలలేదు పోలీసులు యంత్ర సహాయం చేత బావిలోని నీటినోడి మృతుని తలను పైకి తీసారు.

మృతుని హత్యకు ఉపయోగించిన గొడ్డలి అయుధాలు రక్తసిక్తమైన బట్టలను హంతకులనుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

ఎకరం 25 సెంట్ల భూమిని పొందడానికై నిందితుడు మంథని నర్సయ్య తన స్వంత తమ్ముడు మంథని చిన్నయ్యను హత్యచేసినట్టు పోలీసుల దర్యాప్తులో తెలిసినది

నిందితులు ఇద్దరిని జైలులో వేసారు.

నిజామాబాద్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ రామచంద్రరెడ్డి పర్యవేక్షణలో ఆర్మూరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఆర్. ప్రాంక్లిన్ లీమిగలి సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ పి రామ్మూల్ దర్యాప్తు కొనసాగిస్తున్నారు

విద్యార్థులకు బొక్కారావు సలహా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు ఏప్రిల్ 13

కేవలం ప్రభుత్వోద్యోగాలకోసమే చదువుతున్నామనుకోవద్దని తెలంగాణా ప్రాంతీయ సమితి అధ్యక్షులు శ్రీ బొక్కారావు విద్యార్థులకు సలహా ఇచ్చారు.

అమీరుపేటలో శ్రీ రామ మెడికల్ హోమియోపతి వైద్య కళాశాల విద్యార్థి సమాజానికి ప్రారంభోత్సవంచేసి ఇంజనీరింగ్ కళాశాలను ప్రభుత్వమే కాక ప్రజలుకూడా పోత్సహించి పోషించాలని శ్రీ బొక్కారావు అన్నారు.

ఈ కళాశాలను ప్రభుత్వం తీసుకోవాలని కోరవలసినదిగా కాలేజీ మేనేజింగ్ కమిటీకి శ్రీ బొక్కారావు సలహాఇచ్చారు

కాలేజి పడుకొంటున్న ఇబ్బందులను గూర్చి కాలేజికి గురించ ఇచ్చే విషయం గూర్చి సంబంధిత అధికారులకు చెప్పగలనని కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు శ్రీ పి నరసారెడ్డి అన్నారు

కాలేజీతాత్కాలిక ప్రిన్సిపాల్ డాక్టర్ కె వి సుబ్బారావు అతిథులకు స్వాగతం చెప్పారు

కాలేజీలోని 160 మంది విద్యార్థులలోను 95మంది తెలంగాణా ప్రాంతానికి చెందినవారని ఆయన చెప్పారు. మహారాష్ట్ర, మైసూర్, కేరళ రాష్ట్రాల విద్యార్థులుకూడా ఉన్నారని చెప్పారు.

యూనియన్ కార్యదర్శి శ్రీ పి బాలకోటయ్య నివేదిక సమర్పించారు.

వ్యవసాయశాఖలో సస్యరక్షణ విభాగం ఏర్పాటుకు సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఏప్రిల్ 13

వ్యవసాయ విజ్ఞానశాస్త్ర రంగంలో సాధించే పురోభివృద్ధితోబాటు సస్యరక్షణ పద్ధతుల విషయంలోకూడా నూతన పథాలు చేయాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎ. పుల్లారెడ్డి అన్నారు.

సస్యరక్షణ శిక్షణతరగతుల నిర్వహించిన 18వ తరగతుల ముగింపు సందర్భంగా జరిగిన సభలో ఇసంగినూ రాష్ట్రీయ వ్యవసాయశాఖలో యీ సస్యరక్షణ విభాగం ఏర్పాటు చేయాలనికూడా శ్రీ పుల్లారెడ్డి సూచించారు.

పండించిన దానిని సరిగా రక్షించుకుంటేయీ ప్రజాశక్తికానికి దేశం స్వయం సమృద్ధి సాధించగలదని కూడా ఆయన అన్నారు

తూప్రాన్‌లో హరిహర భజన మండలి సరఫరా

తూప్రాన్, ఏప్రిల్ 13

తూప్రాన్ గ్రామంలోని భజనమండలి నూతన కార్యవర్గానికి ఈక్రిందివారు ఇటీవల ఎన్నికైనారు

అధ్యక్షుడు: శ్రీఎస్. వెంకటేశశర్మ, ఉపాధ్యక్షుడు: శ్రీగడపా లక్ష్మయ్యగుప్త కార్యదర్శి: శ్రీ చందా వీరయ్యగుప్త, సహాయకార్యదర్శులు: శ్రీకంచరినర్సయ్య శ్రీబి వెంకట నర్సయ్య, కోశాధికారి: శ్రీ కొడిపాక చిన్నరాముల గుప్త.

సలహాదారులుగా తొమ్మిది మంది సభ్యులు.

అమెరికా రాయబార కార్యాలయంలోని కార్మిక వ్యవహారాల శాఖ అధికారి మారిస్ వీస్ట్, అమెరికాలోని కార్మికశాఖరాజీ విభాగం ప్రాంతీయ సహాయ డైరెక్టర్ పాల్ యెజర్ గత 11వతేదీన నగరానికి వచ్చారు కార్మిక నాయకులను. ప్రభుత్వాధికారులను వారు కలుసుకొంటారు.

తూర్పుపాకిస్తాన్‌కు అమెరికా ఆహార సరఫరాల నిలిపివేత

వాషింగ్టన్ ఏప్రిల్ 13 (ఎ.ఎఫ్.పి)

తూర్పుపాకిస్తాన్‌లో పరిస్థితి ఏపిలో స్వల్పవ్యయ సరకు ఆహార సరఫరాలను నిలిపివేసినట్టు అమెరికా వ్యవసాయశాఖ ప్రకటించినది

తూర్పు పాకిస్తాన్‌లోని పరిస్థితి దృష్ట్యా తూర్పుపాకిస్తాన్ రేవులలో రద్దీ ఎక్కువ కావడంవల్ల మంగళవారం నుండి సరఫరాలు నిలిపి వేసినట్టు వ్యవసాయ శాఖ వివరించినది

తూర్పుపాకిస్తాన్‌కు అమెరికా సరఫరాలను సాధ్యమైనంత త్వరలో పునరుద్ధరించాలని అమెరికా అధికారి చెందుతున్నదని అధికార ప్రతినిధి చెప్పారు

శ్రీలంకకు అమెరికా విమాన విడిభాగాలు

వాషింగ్టన్, ఏప్రిల్ 13 (పి.పి)

సింహళంలో చెలరేగిన విప్లవోద్యమాన్ని అణచివేయడానికిగాను అదు హెలికాప్టర్ విమానాలను, మూడు విమానాలకు విడిభాగాలను సరఫరాచేయవలసినదిగా సింహళ ప్రభుత్వం కోరినదని మూడు హెలికాప్టర్ విమానాల విభాగాలను సరఫరా చేయవలసి అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు

సింహళ ప్రభుత్వం తమ అవసరాలను గూర్చి మరికొన్ని దేశాల ప్రతినిధులతో కూడా చర్చించినదని ఆయన చెప్పారు.

నాంపెల్లి గ్రామంలో వీర బహ్మంగారి నాటక ప్రదర్శన

(ఆంధ్రభూమి విలేకరి)
వేములవాడ ఏప్రిల్ 13

ఇక్కడకు సుమారు 45కి.మీ.మీటర్ల దూరంలోని నాంపెల్లి లక్ష్మీనర్సింహస్వామి వారి క్షేత్రంలో ఇటీవల శ్రీ వీర బ్రహ్మంగారి నాటక ప్రదర్శన జరిగింది.

రామగుడు వాసవ్యులు ప్రదర్శించిన ఈ నాటకానికి వందలాది ప్రేక్షకులు హాజరైనారు.

ఇటీవలనే ఇచ్చట నూతనంగా స్థాపించిన శ్రీ వీర బ్రహ్మంగారి దేవాలయాన్ని వందలాది మంది భక్తులు సందర్శించారు

ఇటలీ జైలులో ఖైదీల తిరుగుబాటు

ట్యూరిన్ (ఇటలీ) ఏప్రిల్ 13 (ఎ.పి)

ట్యూరిన్ జైలు గదులనుండి నిన్న 200 మంది ఖైదీలు తప్పించుకున్నారు.

ఖైదీలు దేశికి అందిన వతి వనువునూ తగులబట్టారు. ఇరవై, ఇనుపకడీలు ధరించి అధికారులతో ఘర్షణకు తలపడ్డారు అదనపు పోలీసులు వచ్చి బాష్పవాయు ప్రయోగం చేశారు గాలిలోకి బాణాలు చేయాలని సమావేశంలో తీర్మానించారు

వికారాబాద్‌లో హనుమజ్జయంతి

వికారాబాద్, ఏప్రిల్ 13

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యాన హనుమజ్జయంతి సందర్భంగా గత శనివారంనాడు ఏర్పాటుచేసిన సమావేశానికి అలంపల్లి మఠానికి చెందిన శ్రీ శంకర స్వామిజీ అధ్యక్షత వహించారు

భాగవతంలోని కొన్ని పద్యాలను శ్రీ సాంబశివశర్మ పదవి అర్థతాత్పర్యాన్ని సవిరుతుకు వివరించారు

శ్రీ హరిహరశర్మ కొందయ్య భక్తి గీతాలుపాడారు

శ్రీరామమందిర్ ఆవరణలో భగవద్గీతపై శ్రీరాములు నాగిరెడ్డి బృందంవారు బుర్రకథ కార్యక్రమం నిర్వహించారు

ఆపాదిత్రాతి అంతా భజనలు జరిపారు.

నిజామాబాద్‌లో లంబాడీల సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్ ఏప్రిల్ 13

నిజామాబాద్ తాలూకా లంబాడీ జాతీయుల సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది శ్రీ అర్జున్ లంబాడీ అధ్యక్షత వహించారు.

తమ సమస్యలు సంబంధిత జిల్లాకలెక్టర్‌కు తెలియజేయడానికి సమావేశంలో ఒక నివేదికను రూపొందించారు

త్వరలో ఏర్పాటు కానున్న హరిజన గిరిజన గృహనిర్మాణ సహకారసంఘంలో సభ్యులుగా చేరవలసినదిగా సమావేశం లంబాడీలకు విజ్ఞప్తి చేసినది.

త్వరలో నే బంజారా మహోత్సవం ఏర్పాటు చేయాలని తమ జాతీయుల శ్రేయస్సుకు కృషి చేసే విధంగా నిజామాబాద్ జిల్లాలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు

కార్మికుల పదతికి స్వస్తిచెప్పి సూపర్‌వైజర్ల ద్వారా పనుల నిర్వహణ

ఇంజనీర్లలో నిరుద్యోగ సమస్యలనకు గుంటూరు ప్రతిపక్ష కాంగ్రెస్ సూచన

(ఆంధ్రభూమి విలేకరి)
గుంటూరు ఏప్రిల్ 13

గుంటూరుజిల్లా ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం శ్రీ టి. రామదాసు అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు కొన ప్రభాకరరావు, వగ్గడకోట య్య వీరాంజనేయులు బిమిరెడ్డి రామిరెడ్డి బి పోచిరెడ్డి బి సుబ్బారెడ్డి బి నిత్యనారాయణ ఎన్ వెంకట్రావు శిఖరం శంకరరావు పత్రికలు హాజరయి, రాష్ట్రకేంద్రసమస్యలు చెక్కుచెదరని కూటంకవంగా చర్చించి. ఆయా విషయాలపై అవసరమైన తీర్మానాలను చేశారు.

దేశంలోని అర్థిక అసమానతలను తొలగించుటకై వస్తుల సంపదపై గరిష్ఠ పరిమితిని ఏర్పాటుచేయుటకు తోడుగా, ఉద్యోగులకు నెలకు రు: 100/- కనీస వేతనం 1400/- గరిష్ఠ వేతన నిర్ణయించాలని సమావేశం తీర్మానించింది. ఇవు లేని పేదలకు, ఇళ్ళస్థలాలులేని పేదలకు, వారి ఇళ్ళకట్టు తొలగించే విషయంలో జరుగుతున్న కృషిసార్థకతకావాలని తీర్మానించారు ఏ అధికారమూలేని గ్రామపురుషులకు, బార్డక్యంలో ఇచ్చే పెన్షనుకు 1971-72లో కనీసం రు 5 కోట్లు కేటాయించి, జిల్లాలోని జనాభా పాతిపదికపై జిల్లా కలెక్టర్లఆధీనములో తంచేటట్లు జరుగాలని సమావేశం తీర్మానించింది

స్వతంత్ర బంగ్లాదేశ్‌ను గుర్తించవలసినదిగా భారతదేశాన్ని కోరుచూ, పాక్ నియంతలు అమాయక ప్రజలపై సాగిస్తున్న అరాచక చర్యలను సమావేశం గర్హించింది.

స్వతంత్ర దేశభక్తులు, కె ఎం. మున్షి, పశ్చిమ గోదావరిజిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం మాణిక్యరావుగారల అకాలమరణానికి సంతాపం తెలియజేస్తూ, సభవారు తీర్మానించారు

ఇంజనీర్లలోని నిరుద్యోగాన్ని తొలగించగలందులకై ప్రభుత్వం విపరీత పనులకు, ఇంజనీర్లుగా ఉన్నవారిని సూపర్వైజర్లుగావేసి, వారి పర్యవేక్షణక్రింద పనులు నిర్వహించాలని. కంటూరు దారులను తొలగించాలని సమావేశంతీర్మానించింది.

సిద్దిపేటలో ప్రభుత్వ ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొన్న సూచన

(ఆంధ్రభూమి విలేకరి)
సిద్దిపేట, ఏప్రిల్ 13

సిద్దిపేట తాలూకా ప్రభుత్వ ఉద్యోగులు యస్. టి ఓలు ఉపాధ్యాయులు అందరు కేంద్ర సంయుక్త కార్యాచరణ సంఘం పిలుపు నందుకొని నిన్న నిరవధిక సమ్మె మొదటిరోజున మాటికి మూడు పాళ్ల విజయవంతం చేశారు

రాష్ట్రప్రభుత్వ ఆర్డినెన్సు వెలువడిన వుటికిని అత్యవసర సర్వీసులలోనున్న వైద్య ఆరోగ్య ఉద్యోగులు నాలుగవ తరగతి ఉద్యోగులందరు ఈ సమ్మెలో పాల్గొని విజయవంతము చేశారు.

ఇబ్రాహీంపట్నంలో సీతారామ కల్యాణోత్సవం

ఇబ్రాహీంపట్నం, ఏప్రిల్ 13

ఇబ్రాహీంపట్నంలో భక్తజన బృందం ఆధ్వర్యాన శ్రీ ఈశ్వరాంజనేయ దేవాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా, కల్యాణ, రథోత్సవాలు జరిగాయి.

నిత్యపూజలు, సామూహ నామార్చనలు భక్తులు జరిపించారు. కల్యాణసందర్భంగా కృష్ణస్వామి నాయుడు: "రామాయణ కాలక్షేపం" సికింద్రాబాద్ సాయిభక్త సమాజంవారి భజనలు, శంకరపల్లి భక్తబృందం వారి భగవద్గీత బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానము మొదలైనవి ఎంతో వైభవంగా నిర్వహించారు. ప్రతి దినము రామనంకీర్తన జరిపారు.

ప్రధానితో సంజీవయ్య సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 (పి.టి.ఐ)

అధికార కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని నిన్న కలుసుకొని కాంగ్రెస్ కార్యవర్గానికి కొత్త సభ్యులను నామినేట్ చేసే విషయమై చర్చించినట్టు తెలుస్తున్నది

కాశ్మీర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆఫీసుపై విద్యార్థుల దాడి

శ్రీనగర్ ఏప్రిల్ 13 (పి.టి.ఐ)

కాశ్మీర్ విశ్వవిద్యాలయ ఆవరణలో నిన్న విద్యార్థులు కొందరు వైస్ ఛాన్సలర్ కార్యాలయంపై దాడిచేసి పర్నిచర్‌ను కిటికీలు అద్దాలను ఇతరసామగ్రిని ధ్వంసం చేసారు విద్యార్థులు విశ్వవిద్యాలయ పరిపాలనాభవనాలు, లైబ్రరీలోకి ప్రవేశించారు

ఒక విద్యార్థినితో కొందరు దురుసుగా ప్రవర్తించడానే కారణంగా ఈ గొడవ పారంభమైంది అధికారులు వరసితిని అదుపులోకి తప్పినతర్వాత విశ్వవిద్యాలయాన్ని మూసివేశారు.

లునోఖోడ్ తిరిగి పనిచేస్తున్నట్టు వెల్లడి

మాస్కో ఏప్రిల్ 13 (ఎ.పి)

చంద్రలోకంలో తిరగాడుతున్న రష్యా పంపిన చంద్రశకటం లూనోఖోడ్-1 ఇప్పుడు చంద్రునిలోని మూడవ గోదిని కూడా పరిశోధించడానికి నిన్న ఆయత్తమైనది. చంద్రలోకంలో ఐదు మాసాలుగా ఈ శకటం కార్యకలాపాలు సాగుతున్నాయి

రష్యా దూరదర్శన్ కేంద్రం నుండి అందిన సమాచారం ప్రకారం లూనోఖోడ్ ఆ గోదిని సమీపించినదని, సమగ్ర పరిశోధన ప్రారంభించగలదని తెలుస్తున్నది.

భాభా అణుశక్తి పరిశోధన సంస్థ సిబ్బంది సంఘం

హైదరాబాద్, ఏప్రిల్ 13

హైదరాబాద్‌లోని భాభా అణుశక్తి పరిశోధన కేంద్రం సిబ్బంది సంఘ కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు

శ్రీయుతులు మహ్మద్ నవాజ్‌ఖాన్ (అధ్యక్షుడు) రామచారి పి. గోపాల స్వామి [ఉపాధ్యక్షులు] ఎస్.ఆర్.మహేశ్ ప్రధాన కార్యదర్శి కె. మహ్మద్, శ్రీరామ శర్మ సంయుక్త కార్యదర్శులు ఎస్ కె.ఎఫ్ రహమాన్ నసీర్‌అహ్మద్‌ఖాన్, అసిస్టెంటు కార్యదర్శులు ఎం. శౌకత్‌అలీఖాన్ కోశాధికారి

వాణిజ్య పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుడుగా కానొడియా ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 (యు.ఎస్.ఐ)

భారత వాణిజ్య పరిశ్రమల సంస్థల సమాఖ్యకు 1971-72 సంవత్సరానికి శ్రీ ఎస్. ఎస్. కానొడియాను సమాఖ్యవార్షిక సమావేశాలలో అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు.

బంగ్లాదేశ్ ప్రజలకు వివిధ సంస్థల మద్దతు

హైదరాబాద్ ఏప్రిల్ 13

స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం వీరోచితంగా పోరాడుతున్న బంగ్లాదేశ్ ప్రజలకు వివిధ ప్రాంతాలలోని సంస్థలు తమ మద్దతు ప్రకటించాయి.

బంగ్లాదేశ్‌లో నిరాయుధులైన సామాన్య ప్రజలపై పాక్ సైనికులు అమానవీయంగా కాల్పులు జరుపుతూ ఉంటే ఐక్యరాజ్య సమితి ఎలాంటి చర్య తీసుకోకుండా చూస్తూ ఊరకున్న ఐక్యరాజ్య సమితి విధానాన్ని మషీరాబాద్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ విలాస గోయిల సత్యనారాయణఆదిత్ విమర్శించారు

బంగ్లాదేశ్‌ను గురించి వెంటనే ఆదేశ ప్రజలకు సంపూర్ణసహకారాన్ని అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు

బంగ్లాదేశ్‌లో ప్రజలను మూక ఉమ్మడిగా హత్యచేసిన్న పాక్ సైనిక ముష్కరుల చర్యలను అందిరూ అఖిలభారత శాంతిమండలి, ఆదిలాబాద్ శాఖ ఒక ప్రకటన చేసినది

బంగ్లాదేశ్‌ను వెంటనే గుర్తించి తగు సహాయం చేయాలని శాంతిసమితి కేంద్ర ప్రభుత్వాన్ని కోరినది

బంగ్లాదేశ్ బాధితుల సహాయార్థమై విరాళాలు సేకరించడానికై ఒక సహాయక సంస్థను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటనలో వివరించారు.

నిరాయుధులైన బంగ్లాదేశ్ ప్రజలపై పశ్చిమపాకిస్తాన్ సైనిక నియంత యాహ్యాఖాన్ జరుపుతున్న హత్యాకాండను గర్హిస్తూ కరీంనగర్ జిల్లా, కోరుట్ల గ్రామప్రజలు, యువజన సంఘం ఒక ప్రకటనచేసినది

బంగ్లాదేశ్‌ను వెంటనే గుర్తించి, అవసరసహాయాన్ని అందజేయవలసిందిగా, దక్షిణమధ్య రైల్వే కార్మికసంఘ కేంద్ర కార్యవర్గం కేంద్ర ప్రభుత్వాన్ని కోరినది.



బంగ్లాదేశ్ శరణార్థుల సహాయానికి 10 లక్షల రూపాయల విరాళం

రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయం

జైపూర్ ఏప్రిల్ 13 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ నుండి వస్తున్న శరణార్థులకు సహాయంగా పదిలక్షలరూపాయల విరాళం ఇవ్వాలని రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయించినది

శరణార్థుల సౌకర్యార్థం 400 పడకలతో కూడిన సంచార ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి సుఖాడియా నేడు విధాన సభలో చెప్పారు

బంగ్లాదేశ్‌లో పోరాటం కొనసాగినంతకాలం ప్రతినెలా ఒకరోజు వేతనాన్ని విరాళంగా ఇవ్వాలని మంత్రివర్గ సభ్యులు నిర్ణయించుకున్నట్లు కూడా ఆయన చెప్పారు

గుల్బర్గాలోని ఆంధ్రా కల్చరల్ అసోసియేషన్ వార్షికోత్సవాల సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎ. చింతామణిరావు ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ ఆర్ కృష్ణ ప్రభృతులకు స్వాగతం చెప్పిన దృశ్యం

భారత - పాకిస్తాన్ రాయబారులతో కోసిగిన్ చర్చలు

మాస్కో, ఏప్రిల్ 13 (పి.టి.ఐ)

భారత పాకిస్తాన్ రాయబారులతో సోవియట్ ప్రధాని కోసిగిన్ నిన్న క్రెమ్లిన్‌లో విడివిడిగా చర్చలు జరిపారు.

తూర్పు బెంగాల్‌లో పరిస్థితినిగూర్చి ఆయన చర్చించినట్లు తెలుస్తున్నది సోవియట్ మంత్రిమండలి అధ్యక్షులు ప్రధాని కోసిగిన్ భారత రాయబారి శ్రీధర్‌తో స్నేహపూర్వక సంభాషణలు జరిపారని టాస్ వార్తాసంస్థ వెల్లడించినది.

పాక్ రాయబారి మార్కెర్‌తో కోసిగిన్ సంభాషణలు జరిపారని స్నేహపూర్వక వాతావరణంలోనే చర్చలు జరిగాయని టాస్ వెల్లడించినది.

భారతరాయబారి ధార్‌తో 40నిముషాల సేపు చర్చలు జరిపిన అనంతరం శ్రీ కోసిగిన్ పాక్ రాయబారినికలుసుకున్నారు

సోవియట్ పార్టీ కాంగ్రెస్ ప్రధాన సభలు పూర్తయిన వెంటనే యీ సమావేశాలు జరగడంబట్టి కేంద్రమంత్రి వర్గం యీ సమస్యకు ఎంత అత్యవసర ప్రాధాన్యం ఇస్తున్నదో తెలుస్తోంది బెంగాల్‌లో జరుగుతున్న భారీ హత్యలపట్ల ఎంత ఆందోళన చెందుతున్నదీ స్పష్టమౌతున్నది

రాయబారుల సమావేశాలే యీ సమావేశం జరిగినట్లు "టాస్" ప్రకటించినది

తూర్పు పాకిస్తాన్ యుద్ధం అంతర్జాతీయ పోరాటంగా పరిణమించకుండా నిలరించాలన్నదే రష్యా విధానంలోని ప్రధాన లక్ష్యమనివరిశీలకులుఅంటున్నారు తూర్పు బెంగాల్ ప్రజల ఆశయాలకు విఘాతం కలుగకుండా చూడాలనేదికూడా రష్యా విధానమని యీ వర్గాలవారంటున్నారు

ప్రధాని కోసిగిన్‌తో గత వదిరోజులలోనే భారత రాయబారి మూడుసార్లు సంభాషణలు జరిపారు.

రాయచోటి స్టేట్ బ్యాంకులో సేవావారోత్సవాలు

[ఆంధ్రభూమి విలేకరి]

కడప, ఏప్రిల్ 13

రాయచోటి స్టేట్ బ్యాంక్‌వారు గతనెల 28వ తేదీనుండి ఈనెల 8వ తేదివరకు సేవా వారోత్సవం నిర్వహించారు. ఈ వారోత్సవము సందర్భంగా పొదుపు ఏర్పాటు చేసిన సభకు కో ఆపరేటివ్ సెంట్రల్ భూమి తనఖాబ్యాంక్‌ల డైరెక్టరు శ్రీ టి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు

స్టేట్ బ్యాంక్ ఏజంట్ శ్రీ సుబ్రహ్మణ్యం తమ స్వాగతోపన్యాసంలో బ్యాంక్ వారు ప్రజల అభివృద్ధిని సౌకర్యములను దృష్టిలో ఉంచుకొని పనిచేయుచు చిన్న తరహా పరిశ్రమలు, తదితర వ్యాపారాభివృద్ధికై 500 నుండి 600 మందికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రస్తుతం సెంట్రల్ బ్యాంక్ వారి నుండి ఆర్థిక సహాయం పన్నగిల్లినందువలన అప్పులు ఇచ్చుటలో కొంత ఆలస్యం జరిగిందని తెలియజేసారు.

అధ్యక్షుడు శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ బ్యాంక్‌లు జాతీయం చేసిన తర్వాత జరిగిన మార్పులను తెలుపుతూ బ్యాంక్‌లన్నీ ఒక కార్పొరేషన్‌గా మార్చి పేద ప్రజలకు మధ్యతరగతివారికి ఆర్థిక సహాయం అందచేయాలని సలహాఇచ్చారు.

ఈ సందర్భంగా అసిస్టెంట్ లాయర్ కన్సర్వేషన్ ఆఫీసర్ శ్రీ జి నరసన్న, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల తెలుగు పండితుడు శ్రీ ఎ. వి. శేషాద్రులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి రామారావు సర్పంచ్ శ్రీ హబీబుల్లా ప్రభృతులు ప్రసంగించారు.

బ్యాంక్ సహాయ పౌర సంబంధ శాఖాధికారి శ్రీ ఎమ్ వెంకటాచలంతో స్టేట్ బ్యాంక్ ఏజంట్ శ్రీ ఎమ్ వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బ్యాంక్‌లో లావాదేవీలు జరుపునప్పుడు కలిగేఇబ్బందులను, వాటి నివారణకై ప్రజల సలహాలను పొందుటకు గాను సేవావారోత్సవం ఏర్పాటుచేయడం జరిగిందని తెలియజేసారు

కొత్తపేటలో అష్టావధానం

హైదరాబాద్, ఏప్రిల్ 13

సుల్తాన్‌పేట సమీపాన గల కొత్తపేటలో హనుమజ్జయంతి సందర్భంగా గత ఆదివారం బాలు పండిత సన్మానసభ జరిగింది వలువురువచిత్రులు, కవులు ప్రత్యేక అహ్వానంపై విచ్చేశారు

అనాటి ఉదయం డాక్టర్ దివాకర్ల వెంకటావధాని అధ్యక్షతన పాయంత్రం శ్రీ కవ్వగుంటల లక్ష్మణశాస్త్రి అధ్యక్షతన సభాకార్యక్రమాలు జరిగాయి.

ఆ ముక్తమాల్యదలో విల్లువుతూరువర్ణన యందలి విశిష్టతను గూర్చి డాక్టర్ జి వి. సుబ్రహ్మణ్యం ఉపన్యసించారు

హనుమంతుని చిరంజీవిత్వానికి యోగ విద్యయే కారణమని డాక్టర్ అమరేశం రాజేశ్వరశర్మ విశదీకరించారు

కళోపనిషత్‌లోని నచికేతోపాఖ్యానం మందలి వేదాంతతత్వం శ్రీ చంద్రశేఖర శర్మ వివరించారు.

డాక్టర్ వల్లూరుయ్య శ్రీ దూపాటి సీతారామయ్య, శ్రీ తిగుళ్ల వెంకటేశ్వర శర్మ, శ్రీ ఉప్పల సత్యనారాయణ బాబ్జీలు తమస్వీయకావ్యాల నుండి కవితా గానం చేసారు.

సాయంత్రం డాక్టర్ దివాకర్ల వెంకటావధాని అష్టావధానం చేసారు

శ్రీయుతులు కె లక్ష్మణశాస్త్రి, వల్లూరుయ్య, రాజేశ్వరశర్మ, వెంకటేశ్వర శర్మ, చంద్రశేఖరశర్మ, సత్యనారాయణ బాబ్జీలు, నటరాజశర్మ, జి. వి సుబ్రహ్మణ్యం ప్రశ్నకర్తలు వృచ్ఛకులుగా వ్యవహరించారు.

శ్రీ కవ్వగుంటల లక్ష్మణశాస్త్రి మాట్లాడుతూ తాము ఎన్నో అవధానములు జరిపామని ఇంత విద్వత్సభగా చేసిన అవధానం ఎరుగమనీ అన్నారు

శ్రీ వల్లూరి వెంకటేశ్వరరావు అవధాని స్వస్థలం ప్రశంసిస్తూ వారికి "దివాకర్ల తిరుపతి వెంకటావధాని" అనే బిరుదు తగిఉంటుందని సూచించారు.

పండిత సభానంతరం అవధానిని, పండితులను కార్యనిర్వాహకులు శ్రీకుంటి బాబ్జీ తునంగా సత్కరించారు.

హిందీ వ్యాసరచనలో తెలుగుయువకుని ప్రతిభ

కలకత్తా ఏప్రిల్ 13

గార్డెన్‌రీచ్‌లోని అగ్నేయ రైల్వే కేంద్ర కార్యాలయంలో హెడ్ క్లర్కుగా పనిచేస్తున్న శ్రీ ఎం ఎస్ రావు తెలుగు మాతృభాషగాగల కేంద్ర ప్రభుత్వోద్యోగులకు న్యూఢిల్లీలోని కేంద్ర నరిజాలయ హిందీ పరిషత్ ఇటీవల నిర్వహించిన హిందీ వ్యాసరచన పోటీలలో పాల్గొని అత్యుత్తమ బహుమతి పొందారు

ఇటీవల ఉగాది రోజున న్యూఢిల్లీలోని మౌలంకర్ హాలులో పరిషత్ ఏర్పాటు చేసిన జాతీయ బహుమతి ప్రదాన సభలో భారత ఉపరాష్ట్రపతులు శ్రీ జి యస్ పాఠక్ ఈ బహుమతులని శ్రీ రావుకు అందజేశారు.

గార్డెన్‌రీచ్‌లోని హిందీ పరిషత్ గత సంవత్సరం నిర్వహించిన హిందీ వ్యాసరచన పోటీలలో కూడ శ్రీ రావు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు

జాతీయ సమగ్రతపై గత ఏడాది వర్షమ బెంగాల్‌లోని వర్కర్ టిరర్స్ మధ్య నిర్వహించబడిన అంగ్ల వ్యాసరచన పోటీలలో కూడా శ్రీ రావు పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక పునరావాస మంత్రిత్వశాఖ నుండి నగదు బహుమతిని పొందడమేగాక గత సంవత్సరం లోనాయిలో జరిగిన జాతీయ సదస్సులో వర్షమ బెంగాల్‌కు వర్కర్ టిరర్స్ తరపున పాల్గొనివర్యం వహించారు.

బంగ్లాదేశ్ తూర్పు ప్రాంతాలలో భారీవర్షాలవల్ల పాక్ సైన్యాల రాకపోకలకు అవరోధం

అగర్తలా, ఏప్రిల్ 13 (పి.టి.ఐ)

"బంగ్లాదేశ్" తూర్పు ప్రాంతాలలో సమీప భవిష్యత్తు ముందుగానే వర్షాలు పారంభంకావడంతో కొమిల్లా, చిటగాంగ్ నిర్జిట్ జిల్లాలలో పాకిస్తాన్ సైనికుల రాకపోకలకు తీవ్ర అవరోధాలు ఏర్పడాయి ఈ మూడు జిల్లాలలోను నిన్న పోరాటం జరుగలేదని ఇక్కడకు సమాచారం అందినది

అయితే పాకిస్తాన్ విమానాలు విరక్షణారహితంగా గ్రామాలపై బాంబులవర్షం కురిపించినట్లు తెలుస్తున్నది

బంగ్లాదేశ్‌లోని నదీమార్గాల కీలక ప్రాంతాలను తమ అదీనంలో పెట్టుకోవాలనే యత్నంతో పాకిస్తాన్ సైన్యాలను కొమిల్లానుండి బాండ్‌పూర్‌కు తరలించినట్లుకూడా దూరిగా తెలిసినది.

వెంకటరావునగర్ అభివృద్ధి సంఘం

(ఆంధ్రభూమి ప్రతినిధి

సికింద్రాబాద్ ఏప్రిల్ 13

దళిత జాతుల ప్రముఖ నాయకుడు శ్రీ వి ఎస్ వెంకటరావు స్మారక నూతనగా వెంకటరావునగర్ అభివృద్ధి సంఘాన్ని ఇక్కడ ఏర్పాటు చేసారు

కొత్త లోయిగూడలో శ్రీ మువిశ్వం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పూర్ణా పిక్చర్స్ బ్రాంచి మేనేజర్ శ్రీ సి. సెల్వరాజ్ అధ్యక్షత వహించారు

దళితజాతుల విద్యా సాంఘిక అభివృద్ధి కార్యక్రమాల పథకాలు దేవదేవృషి చేయడం ఈ సంఘం లక్ష్యంగా పేర్కొన్నారు

వయోజన విద్యాపాఠశాలలు కూడా నిర్వహించాలని వారు నిర్ణయించారు

ఈ పథకాలు కింద కొత్తలోయిగూడలోని దళితజాతి వర్గాలవారికి ప్రయోజనం కలుగుతుంది.

ఇటువంటి సంఘాలమధ్య సమన్వయం ఉండడం అవసరమని, పీల్లవంత సహాయం చేసేందుకు హామీనిస్తూ డివ్యాబీ జనస్పెక్టర్ అప్‌మ్యూల్స్ శ్రీ వూర్వా పాల్గొని ప్రసంగించారు.

ఈ సంఘానికి సంపూర్ణ సహకారాలు అందగలవని శ్రీ సెల్వరాజ్ హామీఇచ్చారు

శ్రీ యుతులు వినిస్, రామ్‌దేవ్, బి వర్షిం హులు; బి మత్సేందర్‌రావు, ఎమ్ బి కుమార్, సత్యనారాయణరావు ప్రభృతులు ప్రసంగించారు.

బోయిగూడాలోని ప్రాథమిక పాఠశాల దుర్వస్థను గురించి ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సుశీల సత్యుల దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సంఘం కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు అధ్యక్షుడుశ్రీ సి సెల్వరాజ్ ఉపాధ్యక్షులు శ్రీయుతులు బి నర్సింహులు, రామ్‌నాయిని కార్యదర్శి శ్రీ జె. బి మునిరత్నం, కోశాధికారి శ్రీ బి నర్సింహ్మారావు.

కార్యవర్గసభ్యులు శ్రీయుతులు కె.ఎస్. ప్రకాశ్‌రావు జె సత్యనారాయణ, పి. కాంతయ్య, సి. విజయకుమార్

శ్రీ బి ఎస్ వెంకటరావు పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలో లాయబీ మంత్రివర్గంలో విద్యామంత్రిగా పని చేసారు.

ముద్రాసు రేవుకార్మికుల సమ్మె పరిష్కారానికి చర్యలు

మద్రాసు ఏప్రిల్ 13 (పి. టి. ఐ)

మద్రాసు రేవు కార్మికుల సమ్మెను పరిష్కరించే నిమిత్తం రేవు కార్మికుల బోర్డు వారికి చేసిన సంఘం సిఫార్సులు ప్రకారం లభించే వేతనాల బకాయిలు నుండి ఒక్కొక్కరికి 100 రూపాయల అడ్వాన్సు మంజూరు చేసింది.

ఈ విషయమై కార్మికుల సమాధానాలకై ఎదురు చూస్తున్నట్లు బోర్డు ప్రతినిధి తెలిపారు.

పాఠ్యాంశాలలో చిత్రకళకు ప్రాముఖ్యత ఇవ్వాలని విజ్ఞప్తి

ప్రముఖ జానపద చిత్రకారుడు కె. రాజయ్య సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

సిద్దిపేట, ఏప్రిల్ 13

లలితకళా సమితి సిద్దిపేట నిర్వహించిన 8వ రాష్ట్ర స్థాయి బాలల, యువ చిత్రకారుల కళా ప్రదర్శనకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కళామందిరములో మెదక్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె ఎస్ జోసెఫ్ పారంభించారు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి శ్రీ నంజీవరావు సభకు అధ్యక్షతవహించారు

శ్రీ కె ఎస్ జోసెఫ్ ప్రదర్శనమును పారంభించుచు ఇలా అన్నారు; భారతీయ సంస్కృతి అతి ప్రాచీనమైనది అది సంస్కృతిని నిల్పుకొనుట మన ముఖ్య ధర్మము ప్రభుత్వము ఇది దృష్టితో అభివృద్ధిని స్థాపించి యథోచితముగా కృషి చేయుచున్నది. కళాకారులు, సాహితీవేత్తలు సంగీత విద్వాంసులు తమ తమ పరిధిలో కళాసేవచేస్తూ భారతీయ సంస్కృతిని సజీవముగా నుండునట్లు కృషిచేస్తూనే ఉన్నారు. ప్రజలు కూడ ముందుకు వచ్చి వారికి దోహదంచేసి సంస్కృతిని రక్షించుకోవలెను" లలిత కళాసమితి అధ్యక్షులు శ్రీ కె రాజయ్య మనదేశములోని ప్రముఖ జానపద చిత్రకారులలో ఒకరు వీరి అభివృద్ధికాను సమితి చేయుచున్న ప్రజాసేవ శ్లాఘనీయ దగినది శ్రీ కె. రాజయ్య ప్రొద్దులమీద సిద్దిపేట పాఠశాలలో చిత్రకళను "పాఠ్యాంశ్యోపాసన" అను పాఠ్యాంశంతో పారంభించుటకు ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేసినట్లు శ్రీ జోసెఫ్ పేర్కొనారు

సభాధ్యక్షుడు శ్రీ టి జి నంజీవరావు తమ అధ్యక్షోపన్యాసము యిచ్చుచు ఇలా అన్నారు "చిత్రకారుడు సమాజంలో ప్రత్యేక స్థానము ఆశించి యున్నాడు అతడు తన చిత్రముల ద్వారా సమాజ పరిణామమునకు కృషిచేస్తూ అనాది నుండి యున్న గమనించి దాని కనుగుణముగా చేసిన చిత్రకళను మార్చుకొని రామ రామ చిత్రకళ సమాజానికి దూరమగునేమోయని సందేహము కలుగుచుంది కవిత్వములో మార్పు వచ్చినట్లుగా చిత్రకళలోకూడా మార్పు రావాలి అని సామ్యనికి ఉదాహరణగవడే పిదమగా చిత్రకళను మార్చుటయు పుస్తకాలలో వేసిన బాల చిత్రకారులను తయారుచేయుట అవశ్యము"

కళాకారులకు స్వాగతము పలుకుతూ లలిత కళాసమితి అధ్యక్షుడు ప్రసిద్ధ జానపద చిత్రకారుడు శ్రీ కె రాజయ్య ఇలా అన్నారు "చిత్రకళా రంగములో సవ్యదిశామైన మార్పులు వచ్చుటకు లలిత కళాసమితి సిద్దిపేట ఆ మార్పులకనుగుణ్యముగా కృషి చేయుచున్నదని తెలుపుతూ పాఠశాలల కళాశాలల పాఠ్యాంశాలలో ఇతర పాఠ్య విషయాలతో పాటు చిత్రకళకు తగిన స్థానమును కల్పించాలని విజ్ఞప్తి చేశారు

లలిత కళా సమితి కార్యదర్శి శ్రీ కె. వై. గిరి వివరిక సమర్పించారు ఈ రెండు చిత్రకళా ప్రదర్శనములకు రాష్ట్రమంతలోని బాల చిత్రకారుల నుండి 848 యువ చిత్రకారులనుండి 886చిత్రములు వచ్చినవియు అందు 28 మంది బాల చిత్రకారులకు 8 మంది యువ చిత్రకారులకు బహుమతులు ప్రశంసా పత్రములు యిచ్చినట్లు తెలిపారు.

శ్రీ కె ఎస్. జోసెఫ్ బహుమతి ప్రదానము చేశారు.

సమితి సంయుక్త కార్యదర్శి శ్రీ కె సత్యారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసినది

ఈ చిత్రకళాపోటీ ఫలితములు.

యువచిత్రకారుల విభాగము: ఉత్తమ బహుమతి (రూ 100/-) శ్రీ కె శేషయ్య (సిద్దిపేట) ప్రథమ బహుమతులు (రూ. 60/-) శ్రీ ఎ బాలయ్య (సిద్దిపేట) శ్రీ ఎం.ఎ. కరీం (హైదరాబాద్) శ్రీ కె. బాలరత్నం (సిద్దిపేట) ద్వితీయబహుమతులు (రు 30/-) శ్రీ కె గౌరీశంకర్ (సిద్దిపేట) శ్రీ ఎ. అప్పారావు (అనకాపల్లి) శ్రీ వెలుటూరువూర్ణానందశర్మ (వెలుటూరు) శ్రీ వి. వీరబ్రహ్మచారి (సిద్దిపేట)

బాలల విభాగములో ఉత్తమబహుమతి నంజయతొహడే (హైదరాబాద్)కు లభించినది. పది ప్రథమ బహుమతులు, పది ద్వితీయ బహుమతులు అరు ప్రశంసాపత్రములు యివ్వబడినవి యువచిత్రకారులకు మూడు మిక్కిలి ప్రశంసాపత్రములు మూడు ప్రశంసాపత్రములు కూడా ఇచ్చారు.

'గోవ్యకళారాధన' సంస్థ అధ్వర్యాన ఈనెల 17న కవిసమ్మేళనం

హైదరాబాద్, ఏప్రిల్ 13

ఆదివికి కవితావేదిక 'నవ్యకళారాధన' కవిసమ్మేళనం ఈనెల 17వ తారీఖున సాయంత్రం 5 గంటలకు కాచిగూడలో జరుగుతుంది.

సభకు శ్రీవి వి రామకృష్ణారావుఅధ్యక్షతవహిస్తారు. అతరువాత జరిగే కవి సమ్మేళనంలో శ్రీయుతులు శ్రీ ముక్కురాల గందంతోయిల్. కె ఎస్. కె వెంకటేశ్వర్లు శీతారెడ్డి ఎస్. ఆర్ శేషుబాబు తుంగతుర్తి విశ్వనాథశాస్త్రి. శ్రీధర కుమారి మంత్రిప్రగడ శేషాబాయి కుమారిశశికళ కుమారి వై. శోభారాణి. కుమారి వడూరి మార్కకుమారి కుమారి వి ప్రసన్న వి యప్పాల్గొంటారు.

విద్యార్థిరంగంనుండి సి రామ,రముత్రీ, కె ఆర్ కె ప్రసాద్, బాబ్జీ వి వి రమణమూర్తి మొదలగువారు కవితావతనం చేస్తారు.

ఇంజనీరింగ్, వైద్యకళాశాలకోసం నిజామాబాద్‌లో ఉద్యమం

పరిస్థితి చేయిదాటకముందే తగుచర్యలు

గైకొనాలని న్యాయసంఘర్ష సమితి హెచ్చరిక

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఏప్రిల్ 13

పరిస్థితి చేయిదాటకముందే వెల్కొనని తమ కోర్కెల పరిష్కారానికై తగు చర్యలు గైకొనాలని లేనట్లయితే అనంతర పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని నిజామాబాద్ న్యాయ సంఘర్ష సమితి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించినది

నిజామాబాద్‌లో వైద్య ఇంజనీరింగు, వ్యవసాయ, ఇతర కళాశాలలనుఏర్పాటు చేస్తామంటూ ప్రభుత్వం లోగడ ఎన్నో సందర్భాలలో హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఈ విషయంతో ఎలాంటి చర్య గైకొనకపోవడం ప్రభుత్వ ఉదాసీన వైఖరికి నిదర్శనమని సంఘర్షణసమితి కన్వీనరు శ్రీయుతులు ఎ ఎస్ పోశెట్టి జి మోహనరెడ్డి ప్రకటనలో విమర్శించారు

నిజామాబాద్ సందర్శించిన మంత్రులందరికి మెమొరాండాలు సమర్పించినప్పటికీ ఈ విషయంలో ఎట్టి ఫలితం కనిపించలేదు

ప్రభుత్వంనుండి ఇంతవరకు కూడా ఏ ఆశాజనక మాధానం రాకపోవడం తమ కోర్కెల పరిష్కారానికై ఈనెల 10వ తేదీ నుండి తమ కార్యక్రమాలు ప్రారంభిస్తామని సమితి కార్యదర్శి శ్రీ కె. రాంరెడ్డి విలేకరులతో చెప్పారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఈనెల 11వ తేదీ నుండి విద్యార్థులు ఆందోళనకు దిగుతారని తెలిపారు. గత నెల 26న నిజామాబాద్ బంద్ జరిగినది

పార్లమెంటు విధానసభ సభ్యులతో సహా స్థానికులు సభలు సమావేశాలు నిర్వహించి తీవ్రతరమవుతున్న గడ్డరాన్ని నందర్భపూర్వ సంఘర్షణ సమితి ఉద్యమంపట్ల సానుభూతి చూపుతున్నారు

మదురైలో బ్యాంకు దోపిడి 90వేల రూపాయలు గల్లంతు

మదురై ఏప్రిల్ 13 (యు.ఎన్.ఐ)

సెంట్రల్ బ్యాంకుకు సంబంధించిన ఒక్క ఉదయం 90వేల రూపాయల డబ్బిచ్చివేట గల్లంతైనవి ఉదయాన్ని సెంట్రల్ బ్యాంకుకు వెళ్లడం కోసం చేతిసంచిలో ఉంచగా గల్లంతైనట్లు పోలీసులకు ఫిర్యాదు అందినది దర్యాప్తు జరుగుతున్నది

గొలివర్రా కోదండరామస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

హైదరాబాద్, ఏప్రిల్ 13

గొలివర్రా వెలువలకున్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో గతనెల 31వ తేదీన ధ్వజారోహణతో ప్రతిష్ఠాపన మహోత్సవాలు జరిగింది.

ఆలయంలో ఈనెల 15వ తేదీనుండి 19వ తేదీవరకు బ్రహ్మోత్సవకార్యక్రమాలు జరుగుతాయి ఈసందర్భంగా శ్రీ సీతారామ కల్యాణం, రథోత్సవం శ్రీ రామనవమి రోజున వైభవంగా నిర్వహించారు.

ఇందులోభాగ 19వ తేదీన శ్రీ కంఠాలంగాబాబ్జీల అధ్యక్షతన "శ్రీమద్భాగవత మహోత్సవ" తిరునక్షత్రోత్సవము, ఉపన్యాసములు జరిగాయి

గంగపుత్రసంఘం నూతన కార్యవర్గం

హైదరాబాద్, ఏప్రిల్ 13

నగర గంగపుత్రసంఘం ఆరవ మహాసభ ప్రతినిధుల సమావేశానికి ఈ నెల 11వ శ్రీ జి ఎస్ వేల్కొటే ప్రారంభోత్సవం చేసారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ పి స్వామి అధ్యక్షతలో నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. కార్యవర్గానికి ఈ క్రింది వారిని ఎన్నుకొన్నారు

అధ్యక్షుడు కె లక్ష్మణ్‌రావు ఉపాధ్యక్షులు గుండె శంకరప్పామిలి దయానంద్, చాట్ల సత్తయ్య ప్రధాన కార్యదర్శులు గుండె సత్యనారాయణ బి. మోహనరావు, టి యాదగిరి ప్రచార కార్యదర్శి వి ఎమ్. ఎల్లయ్య కోశాధికారి బి. శివ్ భవన కమిటీకి ఉపాధ్యక్షుడుగా ఆర్. కె మహేశ్వర్ కార్యదర్శిగా జి. శివలాల్ ఎన్నికయ్యారు.

జగిత్యాలలో హనుమజ్జయంతి

జగిత్యాల, ఏప్రిల్ 13

ఈ నెల 15వ తేదీ శనివారం రోజున హనుమజ్జయంతి ఉత్సవం శ్రీ శ్రీనివాసాంజనేయ భజనా శంకరదేవాలయంలో శ్రీ గౌరిశెట్టి సాంబమూర్తి ఆధ్వర్యములో జరిగింది భక్తులు అధికసంఖ్యలో యీ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఉదయం 6-30 గంటలకు హనుమాన్ చాలీసా పారాయణం శ్రీ జి ఆర్ నరసయ్య ఇతర భక్తులు చేసారు శ్రీ నమ్మదాల లక్ష్మీనారాయణ సంక్షేప రామాయణ పారాయణం గావించారు.

దక్షిణమధ్య రైల్వే వేలం ప్రకటన

నిజామాబాద్ స్టేషన్‌లో పడియున్న అన్ డెలివర్డ్ గూడ్సు ఆర్టికిల్స్ 26-4-1971 తేదీన ఉదయం 10 గం. నుండి బహిరంగవేలం వేయబడునని ఈ ప్రకటనలో దిగువ సంతకము చేసినవారు తెలియజేస్తున్నారు. వేలం వేయబడు వస్తువులను వేలం తేదీకి రెండు రోజుల ముందుగా నిజామాబాదుగూడ్స్ ఆఫీసులో పరిశీలించు కొనవచ్చును

డివిజనల్ సూపరింటెండెంట్

సికింద్రాబాద్

PUB 23/71-72

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రజా పనులశాఖ

(ప్రాజెక్టుల విభాగం)

గోదావరి వ్యాలీసర్కిల్ నెం. 2, దారూరుబ్యాంపు,

జగిత్యాల తాలూకా, కరీంనగర్ జిల్లా.

షార్ట్ టెండరు నోటీసు నెం: 2/జి.వి.సి II /71-72

దిగువ తెల్పబడిన పనివిలేయుటకు తగిన రిజిస్టర్డు కంట్రాక్టరు మరియు సమర్థ సిద్ధసంస్థలనుండి సీలుచేయబడిన టెండర్లు ఈ ప్రకటనలో దిగువపేర్కొనబడిన తేదీకి 20-4-1971 తేదీ మధ్యాహ్నము 3 గం.లోగా అందజేయుటకు కోరబడుచున్నవి టెండరు అదేరోజు మ. 3-30 గం. హాజరగు కంట్రాక్టర్ల లేక వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడుతాయి

క్రమ సంఖ్య	పనివివరము	అంచనా విలువ రూ.	టెండరు దాఖలుమొత్తం విలువ రూ.	పని పూర్తి కాలము
1.	పోచంపాడు ప్రాజెక్టు, జి ఎస్. కాలువ యొక్క 82/1+880 మైలు వద్ద ఇట్టిగిసి బైపాస్ తూగర్యుతూమీకు వుపాధి తవ్వకము	1 98లక్షలు	4 900/-	25-75	8 నెలలు

1. ఈ పనికి అగ్రిమెంటు ఎల్ ఎస్ కాంట్రాక్టు పద్ధతిలో ఉంటుంది.
2. సగము రూపమునిగానీ, మనియార్డరు ద్వారాగానీ దరమ చెల్లించివుండిన రశీదును జతపరిచి టెండరు డాక్యుమెంటు కొరకు దరఖాస్తులను 18-4-1971 తేదీలోగా అందజేయవలెను టెండరు డాక్యుమెంటు పోస్టుద్వారా పంపబడవు
3. టెండరు డాక్యుమెంట్లను మా కార్యాలయములో పనివేయురోజులలో దూరు కొనవచ్చును టెండరు షెడ్యూల్సు 17-4-1971 నుండి 19-4-1971 తేదీ వరకు సరఫరాచేయబడును
4. దరఖాస్తు చెల్లింపు అదనంగా సెక్యూరిటి డిపాజిట్లు కాపికి ఇవ్వబడు వివరాలు యింపులు మరియు బ్యాంకు గ్యారంటీ ఆమోదం మున్నదువిసరము టెండరు డాక్యుమెంట్లలో తెల్పబడిన నిబంధనలు ప్రభుత్వపనుల నియమాన్ని అనుసరించిఉంటాయి ఇతర్లా వివరములకు ఈ దిగువ సంతకము చేసిన వారి కార్యాలయమునుండి పనివేయు రోజులలో పొందవచ్చును

సూపరింటెండింగ్ ఇంజనీర్

దారూరు బ్యాంపు, జగిత్యాల. గోదావరి వ్యాలి సర్కిల్ నెం. 2

తేదీ: 12-4-1971

PUB 23/71-72

ఆకాశవాణి

గురువారం 15-4-1971

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)
ఉ 6-45 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలోసై)
ఉ 8-00 నుండి 9.30 వరకు
ఉ 9-45 నుండి సా 6-15 వరకు
42.02 మీ (7140 కిలోసై)
62.50 మీ (4800 కిలోసై)
సా 6-55 నుండి రా 10-55 వరకు
ఉ 6-00 వందేమాతరం 6-10 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-40 బాధ్యగోష్ఠి నిలయ విద్యాంసులు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30 సంస్కృత పాఠం 7-45 సంకీర్తనం 8-00 హిందీలో వార్తలు 8-15 అంగ్లములో వార్తలు 8-30 విజయవాడ రిలే 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ 12-05 చిత్రసీమ 12.20 హిందీ పాఠము 12-30 కార్యక్రమము 1-00 జె విజయశ్రీ 1-30 అంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా 5-30 ఎమ్. భీమ్‌సేన్ 5-55 ప్రసార విశేషాలు 6-01 అంగ్లములో వార్తలు 6-05 పాంతియ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ కడపల మాతమే 6-25 వ్యవసాయ దాతలకు వార్తా ప్రసారం 6-30 బాలవిహార్ 7-00 తెలుగులో వార్తలు 7-15 వ్యవసాయ దాతలకు 7-30 జె విజయలక్ష్మి 8-00 లాస్యకలి తరిసే ప్రసంగం 8-30 మీరు కోరిన పాటలు 8-45 హిందీలో వార్తలు (కడప, విశాఖ పట్టణానికు మాతమే) 9-00 అంగ్లములో వార్తలు 9-30 రసమంజరి (విజయవాడ నుండి రిలే) 10-00 కర్ణాటకసంగీతం 10-30 అంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

కడప

888.9 మీ 900 కిలో సై.
సా 6-55 నుండి రా 10-35 వరకు
శనివారములు మాతము
సా 6-55 నుండి 11-05 వరకు

విశాఖపట్నం

822.6 మీ (365 కిలోసై.)
సా 6-55 నుండి రా 10-35 వరకు

హైదరాబాద్-బి

217.4 మీ (1380 కిలో సై.)
ఉ 6-00 వందేమాతరం 6-10 భక్తి సంగీత్ 6-35 హిందీలో వార్తలు 6-40 అంగ్లములో వార్తలు 6-46 ఎమ్ భీమ్

క్రీడాభూమి

ఐదవటెస్ట్‌లోమనజట్టు రెండు వికెట్లకు 91

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, ట్రినిడాడ్, ఏప్రిల్ 13 (రాయిటర్)

ఇక్కడ వెస్ట్‌ఇండీస్‌పార్క్ ఓవల్‌లో భారత వెస్టిండీస్ జట్లు నేడు జరుగుతున్న ఐదవ టెస్టు పోటీలో ఇండియా నేడు లంచ్ విరామ సమయానికి రెండు వికెట్ల నష్టానికి 91 పరుగులు చేసినది.

వేడి ప్రారంభమైన ఐదవటెస్టు వివరిస్తున్నట్టు ఈ దినంలో భారతజట్టు గెలవడమో డ్రాతో సంతృప్తి పడటమో తేలవలసి ఉన్నది. అప్పట్టం కొద్ది టాస్‌ను భారత జట్టు గెలుచుకుని బ్యాటింగ్ ప్రారంభించాడు.

ఇన్నింగ్స్‌ను అబిదలీ, సునీల్ గవాస్కర్‌ల జంట ప్రారంభించినది. బౌలింగును వెస్టిండీస్ వజ్రాన గేరీ సోబర్స్, ఉటాన్‌డా ప్రారంభించారు.

జట్టులో ఉన్న క్రీడాకారులపేర్లు: భారత జట్టు: ఎస్ అబిదలీ, ఎస్.ఎమ్ గవాస్కర్, ఏ. ఎల్. వాడేకర్, డి ఎస్. సర్దేశాయి, జి. ఆర్ విశ్వనాథ్, ఎం. ఎల్ జయసింహ, ఇ డి సోల్కర్, ఎస్. వెంకటరాఘవన్, పి. కృష్ణమూర్తి, ఇ ఎ ఎస్. ప్రసన్న, బి ఎస్ చంద్ర.

వెస్టిండీస్ జట్టు: జి కాలిచరణ్, డి లెవిస్, ఆర్ కన్హాయి, సి లాయిడ్, జి సోబర్స్, సి రోడ్రిక్స్, డి హోల్‌ఫోర్డ్, ఎం షెపర్డ్, జె షెపర్డ్, జి వారిగా, యు. డి

అంపైర్లు: డగ్లస్ సాంగిహా, లాల్ సాహిన్.

గూర్ఖా బ్రిగేడ్ కుస్తీ పోటీలు

నుబాడు, ఏప్రిల్ 13

గూర్ఖా బ్రిగేడ్ జవానుకు జరుగుతున్న కుస్తీ పోటీలలో 4వ గూర్ఖా రైఫిల్స్ దళం తాలూకు 5వ బటాలియన్ లో జాతీయుడు సుందర్‌సింగ్ గురుంగ్ ఉత్తమ వస్తాదుగా ఎన్నికయ్యాడు

తుపోటీలు నిన్న సాయంత్రంఇక్కడ ముగిసాయి

సాయుధ దళాలకు చెందిన పదమూడు వస్తాదులు జాతీయ జవాను ప్రగతి శ్రేణి పహిల్వాన్లు అనేక మంది పాల్గొన్న ఈ పోటీల ఫైనల్స్ విభాగంలో 4వ గూర్ఖా రైఫిల్స్ దళం తాలూకు మొదటి బటాలియన్ రైఫిల్ మాన్ మోహిందర్ సింగ్ తాపాను సుందర్‌సింగ్ గురుంగ్ ఓడించాడు

మొత్తం 9 పాయింటు సాధించి 4వ గూర్ఖా రైఫిల్స్ దళం తాలూకు 5వ బటాలియన్ జట్టు ట్రోఫీని కూడా గెలుచుకొంది 3వ గూర్ఖా రైఫిల్స్ దళం తాలూకు 2వ బటాలియన్ ఎడు పాయింట్లు సంపాదించి ద్వితీయ స్థానం పొందింది

ఈ పోటీలు నుబాడులో జరిగాయి ఇదే మొదటిసారి మొత్తం 37 జట్టు 80కు పైగా వస్తాదులతో ఈ పోటీలలో పాల్గొన్నాయి ఈ పోటీలు వీటా ప్రదేశంలో జరుగుతున్నాయి

సైనిక సిబ్బంది ప్రధానాధికారి జనరల్ ఎస్.హెచ్.ఎఫ్ మానెక్‌షా తుది పోటీలను తిలకించి, గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేసారు

నవంబరులో మనదేశంలో ఆసియా క్రీడోత్సవాలు

జలంధర్ ఏప్రిల్ 13 (యు.ఎన్ ఐ)

ఈసంవత్సరం నవంబరు మాసంలో మనదేశంలో మొట్టమొదటి ఆసియా క్రీడోత్సవాలు జరపడానికి గల అవకాశాలను గురించి చర్చించడానికి గాను కేంద్ర విద్యాశాఖ రెవు, భారత అమెచ్యూర్ అథ్లెటిక్ సమాఖ్య అధికారుల సమావేశాన్ని రేపు న్యూఢిల్లీలో ఏర్పాటు చేసినది.

ఉత్సవాల కయ్యబడటు అంతవాలను కూడా సమావేశం వంశీలిస్తుందని ఆసియా అథ్లెటిక్ సంఘాధ్యక్షుడు శ్రీ ఉమాపసింగ్ ఇక్కడ ప్రకటించారు.

బ్రిటిష్ టెన్నిస్ జట్టు చైనాలో ప్రవేశం

న్యూఢిల్లీ ఏప్రిల్ 13 (యు ఎన్ ఐ)

చీనాలో వదేశంలో మొట్ట మొదటిసారిగా కర్చాటినున్న బ్రిటిష్ టెనిస్ జట్టు నిన్నసి జట్టు రేపు హాంగ్‌కాంగ్ నుండి బయలు దేరి శనివారాలో ప్రవేశించినట్లు నేడు బి బి సి ప్రకటించినది

అమెరికా జట్టు ఇదివరకే డైరాకు తేరి కడి పైబ్రవరాని చా ఎస్. లైపు లేవు జట్టుతోపడానికి తమజట్టును ఆహ్వానించి నట్టు అమెరికా జట్టు మేనేజర్ ప్రకటించా తని కూడా బి. బి సి ప్రసారం చేసినది.

వింబుల్డన్ కప్ హాకీలో జలంధర్ జట్టు క్వార్టర్ ఫైనల్సుకు రాక

జలంధర్, ఏప్రిల్ 13 (పి టి ఐ)

ఇక్కడ జరుగుతున్న వింబుల్డన్ కప్ హాకీ టోర్నమెంట్లోని క్వార్టర్ ఫైనల్సులో జలంధర్ జట్టు క్వార్టర్ ఫైనల్సుకు రాక పోవడం వలన ఇక్కడ జరుగుతున్న టోర్నమెంట్ ఫైనల్సు ఆడవలసి వచ్చింది.

స్వాధీన బంగ్లాదేశ్ గుర్తింపు విషయమై జాగ్రత్తగా పరిశీలన

న్యూఢిల్లీ ఏప్రిల్ 13 (యు ఎన్ ఐ)

నూతనంగా రూపొందిన స్వాధీన బంగ్లాదేశ్ ప్రభుత్వం పట్ల మన వైఖరిని నిర్ణయించుకొనే విషయంలో అధికార్లు చాలా చాలా జాగ్రత్తగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది

స్వాధీన బంగ్లాదేశ్ స్థాపనపై న్యాయ్యా నింపతానికి అధికార ప్రకటిని నిరాశ రించడంలో ఈనూతన నేతిక్కడి లభించినది

త్వరపడి ఏ నిర్ణయానికి వచ్చినా బంగ్లాదేశ్ విమోచనోద్యమ పోరాటం భారత పాక్ వ్యవహారంగా మారకుండా ఉండాలని అధికారుల ఆకాంక్ష

బంగ్లాదేశ్ ప్రభుత్వ ఆదేశం అమలు లను. ముఖ్యంగా స్వతంత్ర ఉద్యమాన్ని సైనిక బలంతో నిరాయుధంగా అణచి వేస్తున్న పాకిస్తాన్ ప్రభుత్వ వైఖరిని చేరి చూడాలని అధికారులు భావిస్తున్నారు

గుర్తింపుకోసం స్వాధీన బంగ్లాదేశ్ ప్రభుత్వం నుండి ఆంధ్రన ప్రాయంగా అభ్యర్థన ఏదీ ఇంతవరకు అందలేదని కూడా అధికార వర్గాలవారు చెప్పారు

విద్యుచ్ఛక్తి శాఖనిబ్బంది నేటినుండి సమ్మెలో పాల్గొంటారని ప్రకటన

హైదరాబాద్ ఏప్రిల్ 13 (పి టి ఐ)

తెలంగాణా ప్రాంతంలోని తొమ్మిది జిల్లాలలో విద్యుచ్ఛక్తి శాఖకు సంబంధించిన ఎన్ జి వోలు ఇతర ఉద్యోగులు రేపటినుండి సమ్మెలో పాల్గొంటారని విద్యుచ్ఛక్తి బోర్డు తెలంగాణా ఉద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ ఎ మదన్‌మోహన్ నేడు రాత్రి ప్రకటించారు.

అధికార కాంగ్రెస్ కొత్త కార్యవర్గం

(15వ పేజీ తరువాయి)

స్థానాన్ని కల్పించడానికి పాత వారిని ఎవరిని తొలగించడం జరుగలేదు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అధికారం చేపట్టినప్పటి నుండి ఆమె కార్యవర్గంలో ఎన్నికయిన సభ్యులలో ముఖ్యులు: జగజీవన్ రామ్, వక్రుద్దీన్ అలీఅహ్మద్, కమలాపతి త్రిపాఠి, చంద్రశేఖర్

శ్రీ సంజీవయ్య అధికార కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులుగా డాక్టర్ ఎస్.డి శర్మ, డాక్టర్ హెచ్ వి హస్కర్‌లను నియమించారు

ఉపాధ్యక్షుడి డిక్షన్‌ను కోశాధికారిగా నియమించారు

కార్యదర్శి వత్తాహ్వానితుల పేర్లను శ్రీ సంజీవయ్య బయటపరచని తొలగించారు వారిలో దినేశ్‌సింగ్, కె రమణ రామయ్య ఉన్నారు వారిద్దరూ ప్రస్తుత కేంద్ర మంత్రివర్గంలో లేరు

అధికార కాంగ్రెస్‌కు మూడవ ప్రధాన కార్యదర్శిగా వంద్రదేవ్ యాదవ్‌ను శ్రీ సంజీవయ్య నియమించారు

జూన్ 1 నుండి ఉస్మానియా కాలేజీలు ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 13 (ఎ ఎన్ ఐ)

ఉస్మానియా యూనివర్సిటీ కళాశాలలు మే 31వ తేదీ నుండి మే 31 వరకు వేసవి సెలవులు ఇచ్చారు. జూన్ 1వ తేదీనాడు కళాశాలను తిరిగి తెరుస్తారు

లండన్ సైనిక ఆస్పత్రిలో జనరల్ నేవిన్ తిరిగి చేరిక

లండన్, ఏప్రిల్ 13 (రాయిటర్)

బర్మా విప్లవ ప్రభుత్వ అధ్యక్షులు జనరల్ నేవిన్‌ను లండన్‌లోని కీత్‌రోడ్ విమానాశ్రయంనుండి స్ట్రెచర్‌లో చికిత్స నిమిత్తం సైనిక అధికారుల ఆస్పత్రికి తీసుకొని వెళ్లారు

గత వారం జనరల్ నేవిన్ లండన్ నుండి రంగూన్‌కు వెళ్లి తిరిగి వచ్చారు గా మ్యూనిక్‌లో ఆస్పత్రిపడినారు అయనను తిరిగి విమానంలో లండన్‌కు తీసుకొని వచ్చారు.

ఆహారధాన్యాల ఉత్పత్తి సంతృప్తికరమని కేంద్ర మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 13

ఈ సంవత్సరం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 10 కోట్ల 60 లక్షల టన్నులు ఉండగలదని ఇది సంవత్సరం పాటు దేశ ఆహార అవసరాలకు సరిపోగలదని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖల సహాయ మంత్రి ఎ పి షిండే ఇక్కడ వత్తిడులతో మాటాడుతూ అన్నారు

ఈ సంవత్సరం వండేవంట పేడాది అవసరాలకు సరిపోయినంత మాత్రాన ఆహార రంగంలో స్వయం సమృద్ధిని సాధించామని తలచడానికి వీలులేదని ఒక సంవత్సరం వండే వంటను బట్టి నిర్ణయం నమ్మదగదని నిర్ణయించలేమని షిండే వివరించారు.

ఎక్కువ దిగుబడిని ఇచ్చే విత్తనాలను రసాయనిక ఎరువులను వాడటం ఉత్పత్తి విధానంలోనే మార్పులు వచ్చాయని సభలంలో ప్రశ్నలు వరుసపోవడం వంటి దుర్విషయ పరిస్థితులను ఇప్పుడు మనం తట్టుకోగల స్థితిలోకి వచ్చామని ఆయన తెలిపారు.

గత సంవత్సరం మనదేశంలో గోధుమలు రికార్డుస్థాయి ఉత్పత్తులు వండాయని ఈసంవత్సరం గోధుమవండే ప్రాంతాలలో వర్షాలు సరిగా కురియలేదని అయినా ఉత్పత్తి రెండుకోటి వదిలక్షల టన్నులు లేక అంతకుమించి వండగలదని శ్రీ షిండే పేర్కొన్నారు

శ్రీ షిండే శాస్త్రి ప్రభుత్వంలో సంవత్సరాలు నిమిత్తం ఇక్కడికి వచ్చారు. ఈ సంవత్సరం దేశంలో ఆహార పరిస్థితి ఎప్పుడూ లేనంతగా సంతృప్తికరంగా ఉన్నదని ఆహారశాఖ వర్తమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలలో కొద్దిగాఇబ్బంది ఉంటవచ్చని అక్కడకూడా ఆహార ధాన్యాల పరిస్థితి బాగానేఉన్నదని షిండే అన్నారు.

ఆహార ధాన్యాల ధరలు తగ్గుదలను సూచిస్తున్నాయని కేంద్ర ఆహారశాఖ సహాయమంత్రి సూచించారు కొన్ని ధాన్యం ధరలు ఇటీవలి కాలంలో ధాన్యం కొనుగోలు తగ్గుతున్నదని ధాన్యం సేకరణ పెరుగుతున్నదని గోధుమ సేకరణశక్తి ఈ సంవత్సరం నిర్ణయించుకున్న లక్ష్యం 28 లక్షల టన్నులను సేకరించామని వంశీల్ మధ్య వదేశాలలో అనుకున్నంతగాకొనుగోలు సేకరణ పూర్తిఅయినదని ఆంధ్ర వదేశాలలో కూడా పూర్తిఅవుతున్నదని (6లక్షల టన్నులు) ఆయన తెలిపారు.

గత సంవత్సరం 26 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకున్నామని ఈ సంవత్సరం 26 లక్షల టన్నుల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవలసి వస్తుందని షిండే సూచించారు

వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ సూచించిన వదంగా సేకరణ ధరలను పెంచడం తగ్గించగలదా అని ఒక విలేకరి ప్రశ్నించగా ఈనెల 17న ఢిల్లీలో జరిగే రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ అంశాన్ని నిర్ణయించుతారని ఆయన అన్నారు

పరోక్ష ప్రశ్నకి సమాధానమిస్తూ ప్రభుత్వం ఎప్పుడూ రుణాలకు పోకూడదని అనుకుంటుందని శ్రీ షిండే పేర్కొన్నారు

శ్రీ షిండే శాస్త్రి ప్రభుత్వంలో సంవత్సరాలు నిమిత్తం ఇక్కడికి వచ్చారు. ఈ సంవత్సరం దేశంలో ఆహార పరిస్థితి

అమెరికాలోని కార్మికశాఖ అధికారి పాల్ యెజెర్, అమ్మవిస్తోడివ్ ప్రెసిడెంట్ పాల్ జి సి. సెన్ అమెరికా దౌత్యకార్యాలయ కార్మిక వ్యవహారాల అధికారి మారిస్‌లీస్ వాషింగ్టన్‌లోని నేషనల్ లేబర్ రిలేషన్స్ బోర్డు వరాన కార్యదర్శి ఆగస్టు ఫీల్డ్స్ గత సోమవారంనాడు నగరంలో జరిగిన కార్మిక శాఖల నడుమ్రలో పాల్గొన్నదృశ్యం (పైచిత్రం) గవర్నర్ శ్రీ అందూలాల్‌దేశాయిని కలుసుకున్నదృశ్యాన్ని దిగువచిత్రంలో చూడవచ్చు

ఆర్.టి.సి. డ్రైవర్, కండక్టర్‌కు రోటరీ సేవాపతకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 13

ఆంధ్రప్రదేశ్‌రోడ్ ట్రాన్స్‌పోర్టుకార్పొరేషన్‌కు చెందిన ఒక డ్రైవరును ఒక కండక్టరును హైదరాబాద్ రోటరీక్లబ్ నిన్న గౌరవించినది

డ్రైవర్ నయీద్ కరిముల్లాహుస్సేన్‌కు, కండక్టర్ కృష్ణదండాకు ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీ గురుదాస్ రోటరీ పతకసేవా పతకాలను బహుకరించారు బహుమతి గ్రహీతలకు పందరూపాయల నగదు ఒక సర్టిఫికెట్ ఇచ్చారు

హైదరాబాద్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీ రమేష్‌చంద్రలహోటి మాట్లాడుతూ గతరెండు సంవత్సరాలుగా ఈఅవార్డులను ఇస్తున్నది ఎవరూ సేవలేనన్న ఉద్యోగులను పోత్సహించిన వారిలో సేవాధర్మం పెంపొందించడమే యీ అవార్డుల ఉద్దేశమని అయన చెప్పారు

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఒక శానిటరీ ఇన్స్పెక్టరుకు ఒక ఊడ్చువిసిలానికి సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో ఒక కార్యాలయానికి ఒక్కొక్కరు చొప్పున ఇవ్వడం జరుగుతుందని యీ అవార్డులు ప్రతిసంవత్సరం ఇవ్వాలనుకున్నట్లు యిచ్చినట్లు అయిన చెప్పారు విశాఖపట్నం ఆనుపట్టణంలో గత సంవత్సరంనుండి ఇదేఅవార్డులు ఇస్తున్నామని అయిన వివరించారు

శ్రీ ఎం వి అనంత నారాయణ చెప్పారు శ్రీ బనారసీలాల్ గుప్త వందన సమర్పణ చేశారు.

మహబూబ్‌నగర్‌లో గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13

శ్రీ సీతారామాంజనేయ గ్రంథాలయ భవనానికి ఇటీవల శ్రీ గడియారం రామకృష్ణశర్మ శంకుస్థాపన చేసారు

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి శ్రీ దివాకర్ల వేంకటావధాని అధ్యక్షత వహించారు

గ్రంథాలయ భవన నిర్మాణం తమకు ఆనందంతో పాటు ఉత్సాహం కలిగించిందని శ్రీరామకృష్ణశర్మ తమ ప్రసంగంలో తెలియ చేసారు

ప్రస్తుత వాతావరణంలో శంకుస్థాపన కార్యక్రమాలు మామూలుగా మంత్రులు పెద్ద అధికారులచేత జరిపించడం జరుగుతూ ఉన్నదనీ మారుతి వారితో ఇట్టి కార్యక్రమాలు చేయించడం బాగున్నదని ప్రదర్శించిందని అధ్యక్షోపన్యాసంలో శ్రీ వెంకటావధాని అన్నారు

అంతకుముందు గ్రంథాలయ అధ్యక్షుడు శ్రీ వి రాఘవేందరావు అతిథులకు స్వాగతం చెప్పారు

శ్రీయుతులు దేవులపల్లి రామానుజరావు, సి నారాయణరెడ్డి, దాశరథి ఉత్పల ఉమ్మెత్తల శేషప్పరావు, బి ఎస్. రాములు ప్రభృతులు ఈసందర్భంగావంపిన తంతి సందేశాలను సమావేశంలో చదివి వినిపించారు

శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తి అతిథులకు పరిచయం చేసారు.

పురోహితుడు సమాధ్యక్షుడు శ్రీ ఆ రామలింగం మాట్లాడుతూ భవన నిర్మాణానికై తమ పూర్తి సహాయ సహకారాలు ఉండగలవని భాగానం చేసారు

ఆతర్వాత శ్రీ వి శ్రీనివాసాచారి వయోలిన్ వాద్యంతో సభికులకు ఆనందింప చేసారు.

కార్యదర్శి శ్రీ కె. రామారావు వందన సమర్పణ చేశారు.

తెలుగు టైప్‌రైటింగ్ పరీక్షా ఫలితాలు

HYDERABAD, April 13.

The following is the provisional list of successful candidates in Telugu Typewriting (Revised Syllabus) Written and Practical Examinations held in December 1970 and March 1971 respectively.

Lower grade

FIRST CLASS

MACHILIPATNAM: 59 only.
CUDDAPAH: 117 only.
CHITTOOR: 132 only.
MAHABUBNAGAR: 148 and 150.
KARIMNAGAR: 161 only.
KHAMMAM: 181 and 185.
HYDERABAD: 208, 221 233 and 234.

SECOND CLASS

SRIKAKULAM: 1 2 3 4 5 6 7 8 9 10 11.
VISAKHAPATNAM: 13 14 15 16 17 18 19 20 21 22 23 24.
KAKINADA: 25 26 27 28 29 30 31 32 33 34 35 36.
ELURU: 37 38 39 41 42 43 44 45 46 47 48.
MACHILIPATNAM 49 50 51 52 53 54 55 56 57 58 60 61.
GUNTUR: 63 64 65 66 67 68 69 70 71.
NELLORE: 73 74 75 76 77 78 79 80 81 82 83.
KURNOOL: 87 89 90 91 92 93 94 95 96 97 98.
ANANTAPUR: 100 01 03 04 05 06 07.
CUDDAPAH: 109 10 11 12 14 16 18 19.
CHITTOOR: 121 22 23 24 26 27 28 29 30 31.
WARANGAL: 133 34 35 36 38 39 40 41 42 43 44.
MAHBUBNAGAR: 145 46 47 49 51 52 53 54 55 56 57.
KARIMNAGAR: 158 59 63 64 65 66 67 68 69.
ADILABAD: 170 71 73 75 77 78 79 and 80.
KHAMMAM: 182 83 84 86 87 88 89 90 91 92.
HYDERABAD: 194 95 96 97 98 99 200 03 04 05 06 07 09 10 11 12 13 14 15 16 17 18 19 20 24 25 27 28 29 30 31 32 35 36 37 38 39 40 41 42 43 44 45.

Higher grade

FIRST CLASS

No candidate passed.

SECOND CLASS

NELLORE: 85 86.
KURNOOL: 99-A.
CUDDAPAH: 120.
CHITTOOR: 132-B.
MAHABUBNAGAR: 157-A.
KARIMNAGAR: 169-A.
KHAMMAM: 193 and 193-A.

టైలరింగ్

The following is the provisional list of successful candidates of Government Certificate Examination in Tailoring and Embroidery conducted by State Board of Technical Education and Training in January 1971.

FIRST CLASS

HYDERAAD: 182.

SECOND CLASS

HYDERABAD: 1 2 3 7 8 9 10 11 12 13 14 15 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 36 37 38 39 42 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 63 64 65 66 67 68 69 70 71 75 78 79 80 83 85 87 88 89 90 91 92 93 94 96 97 98 99.
100 01 03 05 08 12 13 14 16 18 19 21 22 23 24 26 27 28 29 30 31 33 35 38 39 40 41 42 46 47 48 49 51 52 53 54 56 57 60 61 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 83 84 85 86 87 89 90 91 92 94 95 97 98 99.
200 01 02 03 04 05.

గంభీరావ్‌పేటలో విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్ ఏప్రిల్ 13

గంభీరావ్‌పేట గ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు గత శనివారం నాడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జె వి నరసింగరావు ప్రారంభోత్సవం చేసారు ఈకార్యక్రమానికి జిలా కలెక్టర్ శ్రీ ఎస్ వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు

సిరిసిల్లలోని ప్రాంతీయ సహకార విద్యుచ్ఛక్తి సొసైటీ అధ్యక్షుడు శ్రీ ఎం కిషన్‌రావు ప్రారంభోత్సవం చేసారు ఈకార్యక్రమానికి జిలా కలెక్టర్ శ్రీ ఎస్ వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు

సిరిసిల్లలోని ప్రాంతీయ సహకార విద్యుచ్ఛక్తి సొసైటీ అధ్యక్షుడు శ్రీ ఎం కిషన్‌రావు మాట్లాడుతూ తమ సొసైటీ ఇప్పటివరకు 24 లక్షల యకరాల భూమిని హరిజనులు భూమి వసతి లేని వీరికు వంపిణీ చేయడం జరిగిందనీ గ్రామానికి లభించిన విద్యుచ్ఛక్తి సౌకర్యం సద్వినియోగ పర్చుకోవాలనీ ఉపముఖ్యమంత్రి తమ ప్రసంగంలో తెలిపారు

జానన సిబ్బంది శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు శ్రీ జి భూపతి, సిరిసిల్ల నమితి అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు

శ్రీ రాజగౌడ్ వందన సమర్పణ చేసారు

విప్లవ మ్యూనులపై కుట్రకేసు విచారణ:

ప్రాసిక్యూషన్ వారికి ఎదురుతిరిగిన అప్రూవర్

హైదరాబాద్ ఏప్రిల్ 13

స్పెషల్ అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ రంగనాథరావు సమక్షంలో విచారణలో ఉన్న శ్రీ తరిమెల నాగిరెడ్డి వర్గీయులపై కుట్ర కేసులో పిన్న ఒక అప్రూవర్ ప్రాసిక్యూషన్ వారికి వ్యతిరేకంగా మారారు.

ఆయనపేరు కోమారి వెంకట సుబ్బారావు. కింది కోర్టులో తాను కొన్ని వివరాలను వెల్లడించిన మోహనరెడ్డి అనే నిందితుని గుర్తించలేక అప్రూవర్ తలియదన్నారు కనీసం మోహనరెడ్డి ఇంటి పేరుకూడా తనకు గుర్తురావడంలేదని ఆయన అన్నారు.

దీనిపై స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ శ్రీమేశ్వరరెడ్డి అప్రూవర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు ఒక అనుమతిని అభ్యర్థించారు క్రింది కోర్టులో శ్రీ వెంకటసుబ్బారావు శ్రీయుతులు మోహనరెడ్డి వెంకటరావుల పేర్లను చెప్పారని ఆయన ఆరోపించారు. వెంకటరావు పేరుకూడా తనకు గుర్తులేదని సాక్షి అన్నారు

సాక్షిని క్రాస్ ఎగ్జామిన్ చేసేందుకు కోర్టువారు ప్రాసిక్యూటర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రాసిక్యూటర్ శ్రీ మోహనరెడ్డిని చూపించి సాక్షి ఆయనను గుర్తించగలరేమోనని పిల్చారు అవుడుసాక్షి తాను గతంలో ప్రస్తావించిన మోహనరెడ్డి తన ఎదుటనున్న వ్యక్తికాదని చెప్పారు

1969 జూలైలో శ్రీ మోహనరెడ్డి విజయవాడలో తనవద్దకువచ్చి కొన్ని తుపాకులను రెండురోజులపాటు భద్రపరచాలని కోరారని శ్రీ వెంకటసుబ్బారావు అంతకుముందు చెప్పారు తాను మొదట వ్యతిరేకించానని అయితే శ్రీ మోహనరెడ్డి పట్టుపట్టినందువల్ల తరువాత అంగీకరించానని అయిన అన్నారు. రెండురోజుల తరువాత శ్రీ వెంకటసుబ్బారావు తుపాకులను తిరిగి అచ్చివేయాలనుకున్నప్పుడు శ్రీ మోహనరెడ్డి జాడ తెలియలేదు. అపుడు తాను విప్లవ మ్యూనిస్టుపార్టీ వక్తులు శ్రీ వెంకటరావుకు కలుసుకుని తుపాకులను అయనకు అప్పగించానని శ్రీ వెంకటసుబ్బారావు తెలియజేశారు

తాను విప్లవమ్యూనిస్టుపార్టీ సభ్యుడని కూడా సాక్షి అన్నారు

నిందితుని పక్షంగల న్యాయవాది అత్యయ తలవల్లశ్రీ వెంకటసుబ్బారావు శ్రీమోహనరెడ్డి కాలాలపై గుర్తించటంలేదని ప్రాసిక్యూటర్ అన్నారు

అయితే ఇది సబంధాదని సాక్షి అన్నారు రేపు సగర మేజిస్ట్రేటు కోర్టులో తాను మాట్లాడిన మోహనరెడ్డి ఎప్పుడూ తన ఎదుట ఉన్నప్పటికి అని, తాదాన్ని కూడా ఆయన తిరస్కరించారు

సిద్ధాంత ప్రచారం

పార్టీ సిద్ధాంతాలను గ్రామాలలో ప్రచారంచేసి, ప్రస్తుత "బూర్జువా" ఎత్తుగడ్డలకుదోపిడి నిజాలు బయటపడేటట్లు తమరు చేయాలని తమను అడిగేశారని శ్రీ సాంబశివులు అజ్ఞాతం కథారు రామాయంపేట కాలేజీలో ఇంటర్ విద్యార్థిగా ఉన్నప్పటినుండి పార్టీ కార్యక్రమాలతో ఎలా పరిచయం ఏర్పడినదీ ఆయన వివరించారు మేము ఒకపార్టీకార్యక్రమ తనను తాను కాపాడ తీసుకు వెళ్లారని అక్కడ మరి కొందరు తమతో సెలవని అయిన తెలిపారు మందుగిండు, పేలుడు పదార్థాలు తయారు తీసేనిమిత్తం తుపాకి మందు గాజు సీసాలు పొలాలలోకి తీసుకొని వెళ్ళమని అయిన చెప్పారు తమకు పార్టీ మారు పేరు పెట్టినదని తన పేరు సోమిరెడ్డి అన్నారని ఆయన వెల్లడించారు

ఒక గెరిల్లా స్క్వాడ్ తయారు చేసేందుకు నిర్ణయించారని తాను ఎస్ సి సి కారెల్ కాపరంవల్ల తుపాకులను వాడ దంలో శిక్షణ ఇవ్వమని తనను కోరారని ఆయన తెలిపారు.

తన ఎడమ ముంజేతిపై గల ఒక మచ్చను కోర్టువారికి చూపుతూ అడవాన ప్రేలుడు వస్తువులను పరీక్షిస్తుండగా జరిగిన చిన్న ప్రేలుడు ఫలితమని శ్రీ సాంబశివులు చెప్పారు. తనను రాజమండ్రిలో అరెస్టు చేసి తమపేరు వివరాలు చెప్పాలని అయిన అన్నారు పోలీసులు తన ఇంటి నుండి ఒక రివాల్వరు కొన్ని రహస్యమైన వస్తువులు కొంత మావోసాహిత్యం వశం చేసుకున్నారని ఆయన తెలిపారు.

అనారోగ్యపాలైన శ్రీయుతులు తిరుపతి వేంకటేశ్వరు కె వి కాంతారావు అనే నిందితులు వేరు కోర్టుకు హాజరుకాలేదు

శ్రీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వారిని గుర్తించడం అవసరమని ప్రాసిక్యూటర్ అన్నందున, సాక్షి పబ్లిక్ పరీక్షకు హాజరు కావలసి ఉన్నందున ప్రాసిక్యూషన్‌ను ఈనెల 20వ తేదీకి వాయిదా వేసారు

నాగిరెడ్డి నిరసన

జైలు అధికారులు తమకు వస్త్రే విశాఖపట్నం దిన పత్రికలు ఒక వార్తను కత్తిరించి మిగతా పత్రికను వంపారనికోరువారికితెలియజేస్తూ శ్రీతరిమెల నాగిరెడ్డి దీనివల్ల అర్థంతరంగా తెప్పారు నిందితుల హక్కులను రక్షించాలని అయిన అధ్యక్షుని అభ్యర్థించారు.

జైలు అధికారులు ఖైదీలు చదువగూడదనుకున్న వార్తలను తొలగించడం శక్తి తాను జానికి రెండవవైపున ఉన్న వార్తను కూడా చదవకూడదు పోయినని అయిన అన్నారు.

ఖైదీలు చదవగూడదనుకున్నవార్తలను కనపడకుండా తుడిచివేయటం మామూలుగా అవలంబించే పద్ధతిలోనే, వాడని కత్తిరించడం పద్ధతి వాడని అయిన అన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ జైలు అధికారులతో సంప్రదించి ఇకమీదట ఖైదీలు చదవగూడదనుకున్న వార్తలను తెలియపరిచి పత్రికలు అందజేస్తారని, వారలను కత్తిరించారని తెలియజేస్తారు

సోచమ్మ దేవాలయం కమిటీ అధ్యక్షుడుగా కాటం యాదయ్యగౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 13

బాలానగర్‌లోని శ్రీ పోచమ్మ దేవాలయం కమిటీ అధ్యక్షుడుగా అఖిల భారత పెనుకబడిన తరగతుల షెడ్యూల్‌కులాల సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ కాటం యాదయ్యగౌడ్ ఎన్నికయ్యారు దేవాలయం నిర్మాణానికి సంబంధించినవలనను ఉత్సవాల సందర్భంలో జరిగే వనులను పదవీకాలంలో ఉన్నంతవరకు శ్రీ యాదయ్యగౌడ్ నిర్వహిస్తారు

సింగరేణి కార్మికుల సమ్మె కొనసాగింపు

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం ఏప్రిల్ 13

గత పదహారు రోజుల నుండి జరుగుతున్న సింగరేణి గని కార్మికుల సమ్మె పంపాక్షరం కుదరక యింకను కొనసాగుతోంది.

రాష్ట్ర హోంమంత్రి శ్రీ జలగం వెంగళరావు తొక్కం చేరుకున్న వలతగా హైదరాబాదులో యూనియన్ ప్రధాన కార్యదర్శి గనుల మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె ఆర్ విద్యాసాగర్‌ల మధ్య సమస్య పరిష్కారానికిగాను సంప్రదింపులు జరిగినవి అయితే యింతవరకు ఎట్టి అంగీకారం కుదరలేదు

యూనియన్ అధ్యక్షుడు కాకర్ లాల బహదూర్ గౌడ్ ప్రస్తుతం కొత్తగూడెంలోనే యున్నారు. వివిధ డివిజన్ల నుండి కాంటి ప్రతినిధులు యిక్కడికి చేరుకున్నారు తిరికి యాజమాన్యం వారికని, యూనియన్ ప్రతినిధులకు మధ్య యిక్కడ చర్చలు ప్రారంభమయినవి గనుల మేనేజింగ్ డైరెక్టరు కూడా ఈ చర్చలలో పాల్గొంటున్నారు

గని సిబ్బంది చేసున్న ఈ సమ్మెవలన యిప్పటివరకు వదిహేను లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి వదివోయినదని మేనేజిమెంటు రోజుకు వద లక్షల రూపాయల నష్టం వాటిల్లుతున్నదని పనివారం వంశం ప్రధాన కార్యదర్శి శ్రీ

విముక్తి లభించేవరకూ పోరాటం కొనసాగింపు

బంగ్లాదేశ్ ప్రజల దృఢ దీక్ష

రాజషాహి (బంగ్లాదేశ్)
ఏప్రిల్ 13 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ లోపల తమ కోసం బంగ్లాదేశ్ ప్రజలు కృతనిశ్చయులైనారు అందుకు పాక్ సైనికుల నిరంతర దమనకాండ ఎదుర్కొనుటకు తమ ప్రాణాలు త్యాగం చేస్తున్నారు. ముక్తి ముక్తి పోరాటం నిలబడలేదనుకు లేక గెరిల్లా వర్గములను అనుసరిస్తాము. వేలాదిమంది యువకులు ఇప్పుడు శిక్షణ పొందుతున్నారు. శిక్షణ పూర్తికాగానే వారు వివిధ మూలలకు వెళతారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో 95 శాతం టీచర్లు నమ్మెలో పాల్గొన్నట్టువెలడి

మహబూబ్ నగర్, ఏప్రిల్ 13

మహబూబ్‌నగర్ జిల్లాలోని తొంబైఐదు శాతం ప్రాథమికోపాధ్యాయులు నిన్న నమ్మెలో పాల్గొన్నారని మహబూబ్ నగర్ జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ వారాయణసింగ్ తెలిపారు. ఈ నమ్మె సంయుక్త కార్యాచరణ సమితి పిలుపుపై మరియు ఈ నెల ఘమ పిలుపుపై నిన్న దేశమంతటా జరుగుచున్నది. ఉద్యోగులు కనీస కోరికలు ప్రభుత్వం అంగీకరించేవరకు ఈ నమ్మె నిరవధికంగా కొనసాగగలదనియు ప్రాథమికోపాధ్యాయులు ఉద్యమించి శాంతియుతంగా నమ్మె నిర్వహించాలనియు ప్రాథమికోపాధ్యాయులకు విజ్ఞప్తి చేశాయి.

ఇతర రాష్ట్రాల ఉపాధ్యాయులు ఇంతకు ముందే కొంత కదలికలు తమ ఉద్యోగులకు పెంచించినందుకు మన రాష్ట్ర ప్రభుత్వము కృతజ్ఞతలు చదరణ సమితి ప్రకటించిన ఉద్యోగుల కనీస కోరికలను త్వరలోనే పరిష్కరించాలనియు ఆరోపిస్తూ జారీ చేయుటద్వారా ఉద్యోగుల పోరాటపు హక్కులను భంగపరచి బెదరింపు ధోరణులను ప్రభుత్వము విడనాడాలని శ్రీ సింగ్ ప్రభుత్వాన్ని కోరారు.

లైసెన్సుల మంజూరీ అధికారాల వికేంద్రీకరణ

తమిళనాడు నూతనకు రాజాజీ వ్యతిరేకత

మద్రాసు ఏప్రిల్ 13 (పి టి ఐ)

పారిశ్రామిక లైసెన్సుల మంజూరీకి అధికారాల వికేంద్రీకరణకు స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ సి రాజగోపాలాచారి తమ వ్యతిరేకతను తెలియజేశారు.

అధికారాల వికేంద్రీకరణకు తమిళనాడు ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను ఆమోదించరుమంటే "మా నాన్న ఇంకా ఎక్కువ చేయరమే" అని శ్రీరాజగోపాలాచారి స్వరాజ్య పత్రికలో పేర్కొన్నారు.

వర్గీకరణలైసెన్సుల రాజ్యానికి నేను పూర్తిగా వ్యతిరేకి అని రాజాజీ అన్నారు.

కంపెనీల చట్టానికి త్వరలో సవరణలు

మద్రాస్ ఏప్రిల్ 13 (యు ఎన్ ఐ)

కంపెనీల చట్టంలోని వివిధ నిబంధనలకు చేయవలసిన సవరణలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కంపెనీ వ్యవహారాల కేంద్ర మంత్రి కె విశ్వనాథరెడ్డి నేడు ఇక్కడ తెలిపారు.

పార్లమెంట్ వచ్చే సమావేశంలో కంపెనీల చట్టానికి సమగ్రమైన సవరణ బిల్లును ప్రతిపాదించుతారని ఆయన పత్రికా ప్రతినిధులకు తెలిపి చెప్పారు.

తూర్పుబెంగాల్ కుపాక్ విమానాలను అనుమతించే సభ్యత్వ

ఇస్లామాబాదుకు అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ సహా

న్యూయార్క్ ఏప్రిల్ 13 (పి టి ఐ)

భారతదేశం మీదుగా తూర్పు బెంగాల్ కు తన విమానాలను నడపడానికి పాకిస్తాన్ విమానయాన సంస్థ చేసిన ప్రయత్నం విఫలమైంది.

మండియాల్లో జరిగిన అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ సమావేశంలో పాకిస్తాన్ ప్రతినిధి ఈ ప్రతిపాదనను చేశారు. 7, 8 తేదీలలో జరిగిన ఈ సమావేశంలో అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ పాకిస్తాన్ విజ్ఞప్తిని తిరస్కరించిన అనంతరం ఈ దిగువ నిర్ణయాలను తీసుకున్నది.

1 ఇండియా పాకిస్తాన్ నేరుగా పాకిస్తాన్ విమాన ప్రయాణాలను భారత భూభాగం అనుమతించే విధంగా సంప్రతించుకోవాలి.

2 ఉభయ దేశాల కోరికపుడు ఈ సమస్యను సమస్యాత్మకాన్ని విచారించగలదు.

3 పాకిస్తాన్ పరాయి దేశాల సమాధానం ఇవ్వడానికి భారతదేశాన్ని అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ఎన్నికైన కౌన్సిల్ గుర్తుపెట్టుకోవడం జరిగింది అనగా భారత ప్రభుత్వం తన సమాధానాన్ని జూన్ 9వ తేదీలోగా ఇవ్వాలి.

సమితి పరాల కదలికలన్ని అన్ని సరిచేసి మాంట్రియల్ సమావేశం పాకిస్తాన్ భారతదేశం లో ఒక అంగీకారానికి రావాలని నేరుగా సంప్రదింపుల జరిపాలని సూచించినప్పుడు ప్రభుత్వ ప్రతినిధులు తెలిపారు.

బోధన్‌లో ఇద్దరు దొంగలకుకారాగార శిక్ష

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్ ఏప్రిల్ 13

గత నెలలో బోధన్‌లో దొంగతనం చేసిన పెంటి మహంతాకి బోధన్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఆరుమాసాల కఠిణ కారాగార శిక్ష విధించారు. 1267 రూపాయలు విలువగల దొంగిలించిన సొమ్మును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

జీవిత బీమా సంస్థ సిబ్బందికి బోనస్ డివ్వాలని విజ్ఞప్తి

బొంబాయి, ఏప్రిల్ 13 (పి టి ఐ)

జీవిత బీమా సంస్థ అఖిలభారతసమాఖ్య (ఐ ఎల్ ఐ యు సి) వర్గం కు చెందిన ఎలిమిది మంది సభ్యుల ప్రతినిధివర్గం కేంద్ర కార్మికశాఖ సహాయమంత్రి ఆర్ కె ఖాదిల్కర్‌ను కలవనున్నారు. సాధారణ జీవిత బీమా వ్యాపారాన్ని జాతీయం చేయాలనికోరుతూ ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

జీవిత బీమా సంస్థ లాభాలలో సిబ్బందికి కనీసం ఇరవై శాతం లభించేటట్లు చేసేలా జీవితబీమా చట్టాన్ని బోనస్‌చట్టాన్ని సవరించాలనుకుంటా ఆ విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

కార్మికులకు నిర్బంధబీమా పథకం ప్రవేశపెట్టాలనుకుంటా విజ్ఞప్తి చేశారు.

వీరి పని పరిస్థితులకు అంశాలను జాగ్రత్తగా పరిశీలించగలనని మంత్రి పోలీసులకు సమాధానమిచ్చారని ఆయన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

హైదరాబాదులోని ప్రాంతీయ కుటుంబ సంక్షేమశాఖ కార్యాలయంలో అఖిల భారత భాషా గ్రామీణ ప్రదర్శనకు మంత్రి శ్రీ ఇబ్రాహీమ్ అలీ అన్సారీ గత 7వ తేదీన ప్రారంభోత్సవం చేసిన దృశ్యం

పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరాపై అమెరికా పునః పరిశీలన

న్యూఢిల్లీ ఏప్రిల్ 13 (పి.టి.ఐ) గత వారం నుండి పరిశీలిస్తున్నారని వారు చెప్పారు

పాకిస్తాన్‌కు ఆయుధాల విక్రయం గురించి 1967వ సంవత్సరంలో తీసుకున్న నిర్ణయం గురించి అమెరికా తిరిగి పరిశీలన జరుపుతున్నట్లు అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి డాక్టర్ నిన్న ఇక్కడ తెలిపారు

పాకిస్తాన్‌పై కఠినం ఇదివరకే విధించబడిన ఆయుధాలు తీసుకువెళుతున్న నౌకల మధ్యప్రాచ్యంలో ఉన్నవా వాటి గురించి మీరేమి చేయదలచారు అని అడిగిన వర్గానికు సమాధానమిస్తూ ఆ విషయమే పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు

1967వ సంవత్సరం ఒప్పందం మేరకు గత మాసంలో పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలు విక్రయించిందా ఒకవేళ విక్రయించి ఉంటే ఏ మేరకు విక్రయించింది తిరస్కృతులలోకూడా పాకిస్తాన్‌కు ఆయుధాలు విరివిగానూ సరఫరా చేయాలని అమెరికా భావిస్తున్నదా ఒకవేళ అలాగైతే పక్షంలో తమ ఆయుధాలను తూర్పు బెంగాల్‌లో వినియోగిస్తున్నందుకు ఒక పెద్ద వివాదం వచ్చినా మరోవంక ఆయుధాలను విక్రయించడం సమంజసమేనా అని అడిగిన ప్రశ్నకు ఆయన పై సమాధానాన్ని పునఃపరిశీలన చేస్తాను

పెద్దగా సైనిక సహాయం విషయమై ఎటువంటి ఒప్పందం లేదనీ అప్పుడప్పుడే దక్షిణ వెళ్లిపోయి ఆయుధాలు కొనుక్కునే వర్తమానపై ఒప్పందం కుదిరిందనీ అయితే ఈ ఒప్పందం కుదిరినవాటికి బంగ్లాదేశ్ ఉద్యమం ప్రారంభం కాలేదని ఆ ప్రతినిధి చెప్పారు

అయితే ఈ వివాదం ప్రారంభమైన తర్వాత మరో ఒప్పందం గూర్చి తన కేమీ తెలియదని వారు అన్నారు.

సోవియట్ ఒప్పందానికి సంబంధించిన విషయాలు మళ్ళీ పరిశీలనలో ఉన్నాయని ఆయన సమాధానం చేసారు

"పాకిస్తాన్‌కు భారీ ఎత్తున సైనిక సహాయం చేస్తున్నామనే భావనతప్పు" అని వారు అన్నారు

అయితే అయుధాలను తీసుకొనివస్తున్న నౌకలు ప్రస్తుతం సముద్రంపై ప్రయాణం చేస్తూఉన్నవా అని అడిగిన ప్రశ్నకు ఆయన సరియైన సమాధానం ఇవ్వలేదు.

ఈ విషయమై తిరిగి వంకీలను ఉటుపుతున్నట్టు ఆయన చెప్పారు.

"ఆయుధాల విక్రయం పెద్ద ఎత్తున జరుగలేదు" చిన్న ఎత్తున జరుగుతుందని అంటూ వివరాలను చెప్పడానికి ఆయన నిరాకరించారు

కొన్ని ఆయుధాలను విక్రయించడంలో పరిమితి ఏదైనా విధించారా అని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పడానికి నిరాకరించారు

ఆయుధాల విక్రయ భాగాలో పాకిస్తాన్‌కు చేసిన ఆయుధాల సరఫరా బాధ్యతలను అమెరికా పరిశీలిస్తుందని వారు సూచించారు

1967 సంవత్సరం ఆయుధాల సరఫరా ఒప్పందాన్ని భారత దేశం కన్న పాకిస్తాన్ కొంచెం ముందుగా ఉల్లంఘించుకున్నదని ఈ అధికారులు తెలిపారు.

ఆయుధాల విక్రయం 1967 వ సంవత్సరపు ఆయుధాలు కాని ఇతర సైనిక సామగ్రికాని సరఫరా ఒప్పందానికి అనుగుణమైనదే కదా అని అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆ విషయం పరిశీలనలో ఉన్నదని ప్రెస్ చెప్పారు.

ప్రస్తుత సరఫరాలు ఏ పద్ధతిలో జరుగాలి విదేశాంగశాఖ యోచిస్తున్నదనీ, తమ వృత్తులు ఆయుధాల విక్రయం గురించి నిర్ణయం తీసుకునే విషయంపై పునఃపరిశీలన జరుగుతున్నదని ఆయన చెప్పారు.

సరఫరాల వివరాలు అని మార్గ మధ్యలో ఎక్కడఉన్నవి చెప్పడం దుర్లభమని అమెరికా అధికారులు స్పష్టపరచిన పర్యవసానంగా తెలియజేశారు.

ప్రభుత్వ అధికారులు ఈ విషయమై

Printed by K. R. Partabiram, for the Proprietor of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.

పశ్చిమ పాకిస్తాన్‌లో విదేశ పత్రికలపై ఆంక్ష

పశ్చిమపాకిస్తాన్‌లో విదేశ పత్రికలను ప్రభుత్వం నిలివేసినదనీ పత్రికలలో ప్రకాశ వ్యాసాలు వార్తలవల్ల తూర్పు పాకిస్తాన్‌లోని యదార్థ పరిస్థితులు పశ్చిమ పాకిస్తాన్‌లోని ప్రజలకు తెలియకుండా ఉంటాయనే ప్రభుత్వం ఈచర్య తీసుకున్నది పీటి పత్రికలపైన ప్రభుత్వ పదారాన్ని సహింపజేయడం లేక్కచేయని పరిస్థితి ఏర్పడవచ్చునని పత్రికల్లో భయపడుతున్నది

పశ్చిమ పాకిస్తాన్‌లో విదేశ ప్రసారాల నుండి రేడియో వార్తలనువిన్న కారణంగా తూర్పుపాకిస్తాన్ సంఘటనల గూర్చి గుసగుసలాడకోవటం అప్పుడప్పుడుగా మాట్లాడే పిలుపులేనీ ఎవరికైనా తెలిస్తే విచ్ఛిన్నకర చర్యల కింద సమాధానాన్ని ప్రభుత్వానికి చెరవేస్తారనే భయం ఇండియా పాకిస్తాన్ కారణాలని భారత ప్రతినిధి వర్గం చెప్పిన ప్రకటనలో తెలిపారు

"భారతదేశం తోడ్పాటుతో తూర్పు పాకిస్తాన్‌లో పరిస్థితులు తీవ్రతరమైనవనీ, భారత్‌కు వ్యతిరేకంగా ప్రజలలో భీతావహాన్ని కల్పిస్తూ ప్రస్తుతం పశ్చిమ పాకిస్తాన్‌లో ప్రభుత్వం తీవ్ర ప్రచారం చేస్తున్నది

ఆయుధాలసరఫరాపై ఆంక్ష

వాషింగ్టన్:

పాకిస్తాన్ ఇరువైపులవారికి ఆయుధాల సరఫరాపై అంతర్జాతీయస్థాయిలో ఆంక్షను విధించి ఓర్మాణాన్ని ప్రతిపాదించే వరకాన్ని రూపొందిస్తున్నట్టు సెనేటర్ ఫ్రెడ్ హారిస్ నేడిక్క పత్రికలలో తెలిపారు.

ప్రస్తుత వివాదం అంతమయ్యే వరకు పాకిస్తాన్‌కు ఇతర దేశాలు చేసే ఆర్థిక సహాయాన్ని నిలుపుదలచేయాలని డెమొక్రాటిక్ సభ్యుడైన ఈ ప్రకటన విజ్ఞప్తి చేసారు.

ఇతరులను రక్షించడం కోసం తమ ప్రాణాలనే పణంగా పెట్టి పోరాడే అగ్ని మానవ సభ్యుల పోరాటం కార్యాలయ ప్రజల దృష్టికి తీసుకురావడమే ఈ అగ్ని మానవదళ దినోత్సవం జరపడంలోని ముఖ్యోద్దేశం.

వియత్నాంలో అతి శక్తివంతమైన బాంబుల ప్రయోగం

సైగాన్, ఏప్రిల్ 13 (యు ఎన్ ఐ)

వియత్నాం మధ్య పీఠభూమి ప్రాంతంలోని ఒక స్థావరంపై 16వేల పౌండ్ల బాంబులు రెండింటిని అమెరికా నిన్న ప్రయోగించింది అణుబాంబులను మినహాయించితే ఇవే అతిశక్తివంతమైనబాంబులు

లావోస్ కాంబోడియా దక్షిణ వియత్నామ్ సరిహద్దుల మధ్యలో ఉన్న ఈ స్థావరాన్ని కొన్నిరోజుల క్రితం ఉత్తర వియత్నాం సైన్యాలు స్వాధీనపరచుకున్నాయి అమెరికా నాటో ఇంకా కొన్ని విదేశీదళాలు రహస్యంగా విమానాల ద్వారా ఈ బాంబులను ప్రయోగించాయి ఉత్తర వియత్నాం సైన్యాలు స్వాధీనపరచుకున్నాయనికారణంతో అవుతున్నాయనికారణంతో ఈ అరణ్య ప్రాంతంలో బాంబు ప్రేలుడం వల్ల విశాలమైన పుట్టలో పెద్దనుయంతా పడిపోయి ధ్వంసమైంది

లావోస్‌లో అమెరికా ఇతరుల క్రితం ఈ బాంబులను ఉపయోగించినప్పుడు వర్షపు మేఘాలలో కొండచరియలు మరియు రోడ్డుమార్గాలకు అవరోధం ఏర్పడి నదీ జలాలు పేలుడుధ్వనివల్ల సైనికుల చెక్కుచెదరకుండా రక్షణ సాధనం అయినవి కొందరి రక్షణాలాలు పేలిపోయి నవి,

ఈ కనీవినీ ఎరుగని బాంబులతో ఇతర బాంబులనుకూడా అమెరికా విమానాలు ప్రయోగించాయి

వ్యాగన్లను మార్గం నుంచి మళ్లిస్తున్న ముఠా ఆచూకీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 13

ఇనుప సరుకులు, ఆవమానే తీసుకు వెళుతున్న వ్యాగన్లనుమార్గంనుంచి మళ్లించడమూ దొంగ రైల్వేరసీదులనుచూపించి ఆసరుకు తీసుకుపోవడమూ జరుగుతున్నట్టు అమూల్ దొరికింది రైల్వేమంత్రిత్వశాఖ నేరపరిశోధన కేంద్ర సంస్థ ఇన్‌స్పెక్టర్ ఆర్ ఎమ్ పాట్నాయక్ నాయకత్వంలో ఈ సంస్థ అధికారదళం ఈముఠా అదుపుకి ఇవిపెట్టింది ఈముఠాలోని అరుగురిని అదుపులోకి తీసుకున్నారు కాంపూర్ దాదా ఉర్లా, సికింద్రాబాద్ ఖాజాలా, బెకులా, డెహిఅసన్‌సోల్, టాటానగర్, ఇంకా అనేక రైల్వేస్టేషనలో దొంగరసీదులు చూపించి తారు ఇనుపసరుకులను తీసుకు వెళ్లినట్టు విచారణలో వెల్లడి అయింది

"ఆగ్రాఫోర్ట్" రైల్వేస్టేషన్‌లోని రైల్వే భద్రతాదళ సిబ్బంది నేరపరిశోధనలో సహాయం చేశారు.

నేడు అగ్నిమాపకదళ దినోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

ఈ నెల 14వ తేదీని దేశ వ్యాప్తంగా అగ్నిమాపకదళ దినంగా జరిగజేస్తారు. 1944సంవత్సరంలో ఇదే రోజున బొంబాయి రేవులో అగ్నిజ్వాలలను ఆర్పే ప్రయత్నంలో అమరులు కాసిన అగ్నిమాపకదళ సభ్యులకు శ్రద్ధాంజలి పలుచుటకు విమితం ఈ నిర్ణయం తీసుకున్నారు బొంబాయిరేవులో లంగరువేసి వున్న ఎస్ ఎస్ ఫోర్ట్ స్టైకిన్ అనే ఓడలో పేలుడు వల్ల పైప్రమాదం సంభవించింది ఈ ప్రమాదంలో 12ఓడలు దగ్ధం అయ్యాయి ఓడరేవులో 800 ఎకరాల మేరకు అగ్ని జ్వాలలు వ్యాపించాయి. వందలాది కార్మికులు చనిపోయారు

అగ్ని ప్రమాదాలను అరికట్టే నిమిత్తం దేశంలోని అన్ని అగ్ని మాపకదళాలు ఆరోజున పెద్ద ఎత్తున ప్రదర్శనలు చేస్తాయి

ఇతరులను రక్షించడం కోసం తమ ప్రాణాలనే పణంగా పెట్టి పోరాడే అగ్ని మాపక సభ్యుల పోరాటం కార్యాలయ ప్రజల దృష్టికి తీసుకురావడమే ఈ అగ్ని మాపకదళ దినోత్సవం జరపడంలోని ముఖ్యోద్దేశం.

బంగ్లాదేశ్‌లో నాజీ నరహంతకులను మించినహింసాకాండ

ఢాకా, ఏప్రిల్ 13 ఎన్ సి

"ఢాకాలో పాకిస్తాన్ సైనిక పాలకుల హింసాకాండ నాజీ నరహంతకుల కార్యాలను తలదన్నినదని" ఒక విదేశీ దౌత్య ప్రతినిధి అన్నారు

పాకిస్తాన్ సైన్యం పెద్దఎత్తున సామూహిక హత్యాకాండ సాగించినదని ఆయన తెలియజేసారు

బంగ్లాదేశ్ వీధులను పాకిస్తాన్ సైనికులు శ్మశానాలుగా మార్చివేసి తగలబెట్టారు ప్రస్తుతం బంగ్లాదేశ్ వీధులన్నిటిలో ఎవరైనా ఎగలేసే మృత్యువును కౌగలించుకొనడమే మిగిలింది

నగరం అంతటా పాకిస్తాన్ సైనికులు తమ వీధులను బలవంతంగా ఎగరవేయించారు

జిల్లాలోని పట్టణాలలోను సైనికులు నగరంలో పహరా తిరుగుతున్నారు

కార్మిక వాడలన్నీ పూర్తిగా పడిపోయి ఉన్నాయి. అక్కడక్కడ నగం కాలిపోయిన వెదురు తొంగులు కన్పిస్తున్నాయి పాకిస్తాన్ సైనికులు వేలాది గృహాలను భస్మం చేసారు

పొగతో నిండిపోయిన ఒక ప్రాంతంలో ఒక యువతి మూగగా తిరుగాడుతూ తనపసిబిడ్డని గుండెలకు కరచుకుని వెక్కి వెక్కి ఏడుస్తోంది అమె కాలు పడుకు మావులు చూస్తున్నాయి. అమె తల్లిదండ్రులను పాకిస్తాన్ ముష్కరులు పొట్టన పెట్టుకున్నారు

మొదటగా అనుకున్న నరకం ప్రకారం యుద్ధాన్ని సైనికుల మార్చి 25 వ తేదీ రాత్రి వేలాది ప్రజలను ఊచకోతతో పారిపో ఢాకాలోని దౌత్య వర్గాల వారు చెప్పారు.

సైనికులు అమాయికులకు చెందిన మేధావులను, కార్మికులను విద్యుత్తులను బంగాలీలను ఇప్పటికీ అరెస్టు చేస్తూనే ఉన్నారు ఇటీ సందర్భాలలో రైల్వే మోతలు తరచు వినిపిస్తూనే ఉన్నాయి

పాకిస్తాన్ సైన్యాలు హిందువులను వివరీతంగా కాల్చిన చేస్తుకుంటున్నాయి

ఢాకాలో తమ పొరుగున గల ఒక హిందూ కుటుంబంలో అరుగురిని పాక్ సైనికులు నిర్దాక్షిణ్యంగా హత్య చేసారని అక్కడ పని చేస్తున్న ఒక ఐరోపాదేశీయుడు చెప్పారు బాగా సాయం చేసేందుకు ఎవరూ సాహసించలేదు

సైనికుల ఉద్ధతుతో బంగాలీల అస్త్రశస్త్రాలు తిరుగుబాటు దోచుకోవడం అతి సామాన్యమైపోయింది వేలాది మంది ప్రజలు పశ్చిమానికి గ్రామీణ ప్రాంతాలకు వలస పోతున్నారు

ఢాకా విశ్వవిద్యాలయం మూసివేసి ఉన్నది తమను ఎదిరించిన అనేకమంది విద్యార్థులను పాకిస్తాన్ సైన్యాలు గోడలకు నిలబెట్టి నిర్దాక్షిణ్యంగా కాల్చివేసాయి

కనీసం ఎనిమిది మంది ప్రముఖ ప్రొఫెసర్లను పాక్ సైనికులు హత్య చేసారు.

వీధులవెంట తిరిగి వస్తువులు అమ్ముకునేవారు లాంగి బాటుకు చిహ్నంగా పాకిస్తాన్ పతాకాన్ని వెంటనిరుకుని బహిరంగంగా వ్యాపారం చేస్తున్నారు

"బంగ్లాదేశ్‌గురించి ఎవరూ కైకమట్లాడేందుకు సాహసించడంలేదు తుపాకులకు భయపడి మేం పాకిస్తాన్ జండాలు ఎగురవేస్తున్నాం మా గుండెలో బంగ్లాదేశ్‌పట్ల ప్రేమ ఇప్పటికీ అలాగే ఉంది" అని ఒక బెంగాలీ రైతు అన్నారు

బండమైసమ్మ నగర మందిర్ సంఘం

హైదరాబాద్, ఏప్రిల్ 13

దోమలగూడాలోని బండమైసమ్మనగర యువకులు ఏర్పాటు చేసుకున్న బండమైసమ్మనగర మందిర్ సంఘానికి మొన్న ఎన్నికలు జరిగాయి. ఆ అధ్యక్షులుగా శ్రీ యస్ విఠలరావు ఉపాధ్యక్షులుగా జానిమహమ్మదీ, రామలింగయ్య రామలింగం, ప్రధాన కార్యదర్శులుగా మల్లేశం, ఎల్లయ్య అర్గనైజింగ్ కార్యదర్శులుగా వెంకయ్య శివరాం, జి ఎల్లయ్య, యాదగిరి, కోశాధికారిగా నందానందం ఎన్నికైనారు.

సిద్దిపేటలో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)
సిద్దిపేట ఏప్రిల్ 13

స్థానిక శ్రీసీతారామస్వామి దేవాలయంలో స్వామి వారి కల్యాణోత్సవాలు నవమినుండి పున్నమివరకు మహా వైభవముగా జరిగాయి. నవమినాడు కల్యాణోత్సవము పున్నమినాడు రథోత్సవాలను శోభాయమానంగా నిర్వహించారు ఉత్సవ సందర్భమున ప్రతిదినం తులసీ తుంకు మార్చనలు జరిగాయి.

శ్రీయుతులు విద్వాన్ అని నరసింహాచార్యులు, వెమగంటి నరసింహాచార్యులు, కె వి రాఘవాచార్యులు గారలు రామాయణము భక్తి, మున్నగు విషయములపై ఉపన్యసించారు. శ్రీ సేవా సమితి సీతారామాచార్య దేశం రామాయణ బుర్రకథ చెప్పారు పేలాది భక్తులు ఉత్సవాలలో పాల్గొని స్వామివారిని సేవించారు

ముఖ్య ప్రకటన

ఇందు మూలముగా సర్వజనులకు, ముఖ్యముగా బంధువులకు తెలియజేయడమేమనగా నాకుమారుడగు బింగి పెద్ద గంగాధర్ గత కలిచిన కారణంగా బుద్ధి వక్రతలి వెళ్ళిపోయినాడు అతడు పీ వర్గము వసే [illegible] అతని మాటలకు మోసపోరాదు అటువంటి వార్తలు మీకు తెలిసినట్లయితే తండ్రి

బింగి తండ
టింగి రాజన్న
నల్లూరు తా॥ అర్మూరు
జిల్లా నిజామాబాదు

(R-4889)

అమ్మకం

హైదరాబాద్ పాత మలక్‌పేటలో సెం:16-10-267/1/1/B/గల న్యూపల్లం గల హేర్‌కటింగ్ సాలూ. జపాను కుర్చీలతో అమ్మబడ మంచి గిరాకీ గలది, అమ్మకమునకు సిద్ధముగా నున్నది, వలయువారు వెంటనే సంప్రదించవలెను.

(ఆర్-4888)

ప్రకటన

హైదరాబాదు నగరమందు న్యూపలక్ పేట నల్లీంచగర్‌లోని నెం: 8 విధంగల 600 చదర పాల్యముగల ప్లాటు 3.98 అమ్మకానికి సిద్ధముగా యున్నది వలయువారు యీ క్రింది వారితో సంప్రదించగలరు.

టి. వి గంజి

శ్రీ కృష్ణకాంత్‌స్టోర్సు
ఆమనగల్లు తా॥ కల్వకుర్తి
జి॥ మహబూబ్‌నగర్

(R-3896)

Prabhat

ఏప్రిల్ 14, 15 తేదీలు
రోజూ మ॥ 11-30 ఆట

"కుంకుమ రేఖ"

జగయ్య సావిత్రి జాంయ్య దినిజరాని
దర్శకత్వం: దాణక్య

వివాహములకు
మీకుగానీ లేదా పెళ్ళి కొడుకులకుగానీ
సూటింగులు-షర్టింగులు
నవీన్ కొత్త ఫ్యాషన్లలో, ఊహాతీతమైన రకములలో
సరసమైన ధరలకు లభిస్తాయి.
TEREX Shopping Centre
అబిడ్స్ రోడ్, హైదరాబాద్
ఫోన్: 55092.

నోయినయావనము
సమకూర్చుకొనండి
పురుష వ్యాధులకు, లైంగిక బలహీనతకు ఉత్సాహము యౌవనము పొందుటకు
శ్రీల వ్యాధులకు, బహిష్టు సంబంధిత బలములతో సంతానోత్పత్తి కలిగి మాతృత్వము ధరించుటకు అంటువ్యాధులకు గర్భస్రావ వ్యాధులకు చికిత్సచేయబడును. కావున మీరు నిజాంకొండకు స్వయంగా ఎమ్ బి చౌధరి (గవర్నమెంటు రజిస్టర్డు) గారిని ఉదయం గం 9 నుండి మ॥ 1-00 పా॥ 4-00 నుండి 8-00 గంటలవరకు సంప్రదించండి గమనిక:- అదివారంతూడా తెరచియుండును
రాయల్ డిస్పెన్సరీ
నవరంగి టాకీస్ ఎదుట బాంబాగీ రోడ్ హైదరాబాద్

మీ బ్యాంక్
అలహాబాద్ బ్యాంక్

అన్ని బ్యాంకింగ్ సౌకర్యాలున్నాయి—
సేవింగ్స్ బ్యాంక్, కరెంట్ అకౌంట్, ఫిక్స్‌డ్ డిపాజిట్, రికరింగ్ డిపాజిట్లు, సేఫ్ డిపాజిట్ లాకర్లు, ప్రయాణపు చెక్కులు, అప్పులు, అడ్వాన్సులు, విదేశీ మారక ద్రవ్య సౌకర్యం—
మీకు అలహాబాద్ బ్యాంక్ ఓ పెన్నిధి
అలహాబాద్ బ్యాంక్
హైదాఫీసు: 14, ఇండియా ఎక్స్‌ఛేంజ్ ప్లేస్, కలకత్తా-1
బి. కె. ముఖర్జీ, కస్టడియన్

SEKAI/204-28